# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 10-5-2024 | సంపుటి: 17 | సంచిక: 60 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్ఠి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్ఠి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

**రాజ్యాంగం కల్పించిన హక్కు కూడా కానేకాదు**

**కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఈడీ అఫిడవిట్**



న్యూఢిల్లీ,మే9: మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు

మిగతా 2లో..

## ఇండియా కూటమి విజయం ఖాయం

**భయంతోనే మోడీ మాట్లాడుతున్నారు**

**శంకరమ్మ సహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక**

**ఆమెకు తగిన ప్రాధాన్యం ఉంటుందన్న ఉత్తమ్**



హైదరాబాద్,మే9: తెలంగాణకు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి

మిగతా 2లో..

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

## రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం

అందుకే ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు

కాంగ్రెస్ అందుకు వ్యతిరేకంగా పోరాడుతోంది

- పేదలకు అండగా ఒక్కో మహిళ కాతాలో లక్ష జమచేస్తాం
- నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ ఉద్ఘాటన
- రాజ్యాంగం రద్దు కుట్రలపైనే మా పోరాటం
- మోడీ దోచిన సొమ్ముతో పేదలకు పంచుతాం
- ఆదానీ అంబానీలకు దోచిపెట్టిన మోడీ
- ప్రతి మహిళ ఖాతాలో లక్షవేస్తాం
- నిరుద్యోగులకు 8500 భృతికల్పిస్తాం
- ఉపాధి కూలీని 400కు పెంచుతాం
- సరూర్‌నగర్ జనజాతర సభలో రాహుల్



మెదక్/హైదరాబాద్,మే9: ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా

మిగతా 2లో..




# కౌన్ బనేగా ఆదిలా(బాద్) షా

## ఆదిలాబాద్‌పై అగ్రనేతల ప్రత్యేక ఫోకస్

**ఆదిలాబాద్‌లో తగ్గాఫ్ వార్**

- అభ్యర్థుల పోటాపోటీ ప్రచారం
- గ్రామీణ ప్రాంతాలేల క్ష్యంగా విస్తృత ప్రచారం
- కేంద్ర ప్రభుత్వ పథకాలు, మోడీ కరిష్మా పై బిజెపి ధీమా
- రాష్ట్రంలో అధికారం, ఆరుగ్యారంటీలపై కాంగ్రెస్
- కేసీఆర్ పదేళ్ల పాలనలో సా ధించిన విజయాలు పై బిఆర్ఎస్

ఆదిలాబాద్ బ్యూరో మే 9, (ప్రజా జ్యోతి) ప్రత్యర్థి పార్టీలను ఘా టుగా విమర్శిస్తూ, ఆరోపణలు చేస్తూ తమను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం చేసి చూపిస్తా మంటూ సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ**

ఈమె గతంలో ఆదివాసి గిరిజ నుల సమస్యల పై ఉద్య మిం చారు. ప్రభుత్వ ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తూనే గిరిజనులు ఎదుర్కొంటున్న

మిగతా 12లో..

ఎన్నికలు సమీపిస్తుండడంతో పార్టీలు మరింత దూకుడు పెంచాయి. అభ్యర్థులు పోటా పోటీ గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇన్చార్జీల నేతృత్వంలో ఇంటిం టా ప్రచారం జోరుగా సాగుతోం ది. హోరాహోరి గా ప్రచారం సా గు తోంది. గ్రామీణ ప్రాంతాలే ల క్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వ హిస్తున్నారు. ప్రజలు ఎక్కడ కనపడితే అక్కడ ప్రత్యక్ష మై నాయకులు ఓటును అభ్యర్థి స్తున్నారు. చివరికి అటవీ ప్రాం తాలలో, పొలం పనులలో, ఉ పాధి, వృత్తి పనుల్లో, మగ్నమై ఉన్న ప్రజలను, రైతులు, కూ లీలను సైతం కలుసుకొని ఓటు ను అభ్యర్థి స్తున్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేపడు తున్న కూలీల వద్దకు వెళ్లి మజ్జి గ, తాగు నీరు అందిస్తూ ఓటు ను అభ్య ర్థిస్తున్నారు. ఇంటింటి కి వెళ్లి తమకు ఓటు వే యాల ని, అభివృద్ధి చేసి చూపిస్తామం టూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ హా మీల వర్షం కురిపిస్తూ పార్టీల ఎజెండా, మేనిఫెస్టోను వివరి స్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య హోరా హోరీగా ప్రచారం సాగుతోంది. నువ్వా నేనా అన్న ట్లుగా ప్రచారం విస్తృతంగా ని ర్వహిస్తున్నారు. అగ్రనేతలు సైతం ఇటీవల ఆదిలాబాద్‌పై ప్ర త్యేక ఫోకస్ పెట్టి అభ్యర్థుల కు మద్దతుగా ప్రచారం నిర్వ హిం చారు.

# మోదీ పాలన వల్ల ప్రమాదంలో రాజ్యాంగం

- రాజ్యాంగ రోణకు నడుం బిగించిన కాంగ్రెస్
- గాడిదగుడ్డు ఇచ్చిన మోడీకి బుద్ధిచెప్పాలి
- ఏమీ చేయని బిజెపికి ఎందుకు ఓటేయాలి
- ప్రజలంతా కాంగ్రెస్ వెంట నడవాలన్న రేవంత్
- ఏమీ చేయని బిజెపికి ఓటెందుకు వేయాలి
- భూములు లాక్కున్న వెంకట్రామిరెడ్డి అవసరమా

**నర్సాపూర్ సభలో సిఎం రేవంత్ విమర్శలు**



హైదరాబాద్,మే9: మోదీ పాలన వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణకోసం కాంగ్రెస్ పోరాడుతోందన్నారు. ఇందుకు ప్రజలు మద్దతు తెలపాలన్నారు. తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చిన మోడీని ఓడించాలన్నారు. గత పదేళ్లుగా ఏమీ చేయని మోడీకి

మిగతా 2లో..

# పద్మవిభూషణుడు మన చిరంజీవి

రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం

అట్టహాసంగా పద్మ పురస్కారాలు

చిరుకు పలువురు ప్రశంసలు



న్యూఢిల్లీ,మే9: మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్

మిగతా 12లో..

## మార్పు దిశగా దేశ రాజకీయాలు

- మోడీ నిరంకుశత్వంపై తిరుగుబాటు
- లౌకికశక్తులకు దక్కనున్న రాజ్యాధికారం
- రాజ్యాంగం రద్దు చేసే ప్రయత్నాలు
- తాజా ఎన్నికల పరిస్థితులపై మీడియాతో ఏచూరి

విజయవాడ,మే9: దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా ఉన్నాయని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తప్పకుండా ఈసారి దేశంలో మార్పు ఖాయం.. ప్రభుత్వం మారడం తథ్యమని

మిగతా 12లో..

## ప్రాణాలు తీసిన ఈతసరదా

**మున్నేరులో మునిగి ముగ్గురు మృతి**

ఖమ్మం,మే9: ఖమ్మం జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈత సరదా ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. ఈ విషాదకర సంఘటన ఖమ్మం గ్రామీణ మండలం ధంసలాపు రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్నేరు వాగులో ముగ్గురు బాలురు ఈతకు వెళ్లి నీటిలో గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. మృతులు గణేశ్(14), లోకేష్(12)గా గుర్తించారు. గల్లైంతైన మరో బాలుడి కోసం

మిగతా 2లో..

# 420 హామీలు

## బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

ఇచ్చిన హామీల్లో ఫ్రీ బస్సు మాత్రమే అమలు

గోదావరి చుట్టూ జలధారలు నిర్మిస్తే మాయం చేశారు

రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చాయ్

రెప్పపాటు పోకుండా ఇచ్చిన కరెంట్ కూడా మాయం

ఎన్నికల తరువాత ఈ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో..

కరీంనగర్ ప్రచారంలో కేసీఆర్ విసుర్లు, విమర్శలు

కరీంనగర్,మే9: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పినవన్నీ బూటకపు హామీలు అని.. అరచేతిలో వైకుంఠం చూపించారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా కరీంనగర్ పట్టణంలో పర్యటించిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో మోసం చేసిందని మండిపడ్డారు. రైతుబంధు కింద రూ.15వేలు ఇస్తామని చెప్పారని.. ఇవ్వకుండా దోఖా చేశారని.. మేం రెండు వేల పింఛన్ ఇస్తే 4 వేలు ఇస్తామని చెప్పి దోఖా చేసింద్రు అని మండిపడ్డారు. మేం ఇచ్చిన వాటికి డబుల్, త్రిబుల్ ఇస్తామని చెప్పి ప్రజలను మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా స్టేట్ రౌండప్ లో



# కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

**రాహుల్ పిల్ల చేష్టలు.. మోడీ గ్యారెంటీల మధ్య పోటీ**

**తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుస్తున్నాం**

**భువనగిరి సభలో అమిత్‌షా విమర్శలు**




భువనగిరి,మే9: రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు.

మిగతా 2లో..

## ముగిసిన పట్టభద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

**నేడు నామినేషన్ల పరిశీలన.. 27న ఎన్నిక**

వరంగల్,మే9: నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది. 13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. అయితే గతేడాది

మిగతా 2లో..

# సంపాదకీయం

## మోడీని వెన్నాడుతున్న కాంగ్రెస్ భయం !

ప్రధాని మోడీ ప్రచారం ఇప్పుడంతా కాంగ్రెస్‌ను విమర్శించడానికే సరిపోయింది. కేవలం కాంగ్రెస్ బూచిని చూపి బిజెపికి ఓటేయాలని ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రచారంలో స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోడీలో ఎక్కడో ఒకచోట కాంగ్రెస భయం వెన్నాడుతున్నట్లుగా కనిపించింది. ఆయన ప్రచారంలో గాంభీర్యత, ఆత్మవిశ్వాసం కానరావడంలేదు. పదేళ్లుగా దేశాన్ని గాడిన పెట్టినట్లు పలు సందర్భాల్లో ప్రకటించారు. 20కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసినట్లుగా చెప్పుకున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించామని చెప్పుకున్నారు. దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేశామని అన్నారు. ఇలా అనేక విషయాలు చెబుతూనే కాంగ్రెస్ వస్తే..అంటూ పేలవ ప్రసంగాలు చేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రజలు మోడీని నమ్మడం లేదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే ఆయన విపక్షాలను, కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ద్వారా ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ వస్తే జరిగే అనర్థాలను ప్రకటించారే తప్ప..తన పదేళ్ల పాలనా కాలంలో గట్టిగా ఇలా సాధించామని చెప్పలేకపోయారు. దీనిని బట్టి మోడీలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రసంగం కూడా చప్పగా సాగింది. ప్రజల్లో ఉత్తేజం కలగడం లేదు. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ మే 13న జరుగనుంది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి చెప్పుకోదగ్గ బలం లేదు. గత పదేళ్లలో ఈ రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఈ క్రమంలో దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో 2004లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ఎన్నికల ముందు భారత్ వెలిగిపోతోందన్న నినాదం ఎత్తుకుంది. ఎన్నికల తరవాత కాంగ్రెస్ వెలిగింది. పదేళ్లు అధికారంలో కొనసాగింది. ఇప్పుడు పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నారు. కేవలం మోడీ నేతృత్వంలోని బిజెపి మాత్రమే అధికారంలో ఉంది. పదేళ్లుగా మోడీ ఎంత చెబితే అంత. ఏది నిర్ణయిస్తే అదే శాసనం. ఏ నిర్ణయాల్లోనూ చర్చలు లేవు. పార్లమెంటులో అయితే అస్సలు చర్చ లేదు. ఈ క్రమంలో మోడీ ముందే కాంగ్రెస్‌కు అధికారం వస్తుందని వాసన పసిగట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆయన చేస్తున్న ప్రసంగాల తీరు దీనిని బలపరుస్తోంది. అందుకే కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. అన్న చర్చ సాగుతోంది. మళ్లీ మోడీ వస్తాడన్న ధీమా ప్రజల్లో కూడా కానరావడం లేదు. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపైనా ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి బలంగా విశ్వసిస్తోంది. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెప్పుకుంటోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది. మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకో గలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మరో నాలుగు విడతల్లో ఎక్కువ సీట్లు సంపాదించాలని భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పై ప్రత్యక్ష దాడికి దిగారు. దానిని వంశపారంపర్య పార్టీగా, దేశంలో అన్ని అవలక్షణాలకు కారణంగా చెబుతూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం తీర్పును తిరగతోడుతారంటూ హెచ్చరిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు వస్తాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారానికి ఢోకా లేదని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టీడీపీతో కలిసి బీజేపీ పోటీచేస్తోంది. ఎన్డీయే కూటమికి ఏపీలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం తక్కువలో తక్కువ తమకు 270 నుంచి 300 ఈజీగా వస్తాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో చివరి నాలుగు విడతల్లో ఎక్కువ స్థానాలు సాధించడమే లక్ష్యంగా మోడీ ప్రచారం సాగుతోంది. అయితే చేసిన అభివృద్ధిని గట్టిగా చెప్పలేని దైన్యంలో ఉన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగుతోంది. ఇది దేనికి సంకేతమన్నది జూన్ 4న ఫలితాలను బట్టి వెల్లడి అవుతుంది.

# మోదీ పాలన వల్ల ప్రమాదంలో రాజ్యాంగం



మొదటిపేజీ తరువాయి..

మరోమారు ఎందుకు ఓటేయాలని అన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన జనజాతర భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం, చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఎన్నికలు మన జీవన్మరణ సమస్య అని చెప్పుకొచ్చారు. తాము ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. రిజర్వేషన్లపై దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం సంక్షోభంలో పడే సమయంలో ఇందిరాగాంధీ మెదక్ నుంచి పోటీ చేశారని గుర్తుచేశారు. ఇందిరా మనమడు, సోనియా కొడుకు రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడడానికి తెలంగాణ గడ్డపైకి వచ్చి యుద్ధం ప్రకటించారని అన్నారు. తెలంగాణ బిడ్డలు రాహుల్ గాంధీ వైపు నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు కాపాడే పోరాటంలో మనమంతా రాహుల్‌తో కలిసి నడవాలి. 15 సెకన్ల సమయం ఇస్తే ముస్లింలను తుదముట్టిస్తామని బీజేపీ ఎంపీ అంటోంది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు మత సామరస్యం పెంపొందించాం కాబట్టే వేల కోట్ల పెట్టుబడులు హైదరాబాద్‌కి వచ్చాయి. మతాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చేస్తున్న ప్రయత్నం తిప్పికొట్టాలి. విశ్వనగరంలో బీజేపీ విషం చిమ్ముతోంది. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి మనం చేయలేదా? మనకా వీళ్ళు హిందుత్వం నేర్పేది?.అక్షింతలు పంపి ఓట్ల బిచ్చం ఎత్తుకునేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోంది. బీజేపీ మత ఉచ్చులో పడకండి.15 సెకన్లలో ముస్లింలను తుదముట్టిస్తామని చెప్పిన బీజేపీ ఎంపీ పై అమిత్ షా, మోదీ స్టాండ్ ఏంటో చెప్పాలి. మోదీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడు అని రేవంత్‌రెడ్డి మాస్ సెటైర్లు విసిరారు. బీజేపీ పదేళ్లు దేశంలో అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించని బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలని నిలదీశారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా రాముడి పేరుతో రాజకీయాలు చేస్తోందని అన్నారు. నర్సాపూర్‌లో గురువారం కాంగ్రెస్ జనజాతర సభ జరిగింది. ఈ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. దుబ్బాక ప్రజలకు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏం చేయలేదని మండిపడ్డారు. ఆయన మీద నమ్మకంతో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలను మోసం చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేస్తున్నారని అన్నారు. దుబ్బాకలో ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే రఘునందన్‌రావును మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఆయనకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజల భూములు లాక్కున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ తరపున ఎంపీగా పోటీలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ÷ౌనిర్వాసితులను మోసం చేసిన వెంకట్రామిరెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు గుర్తుకొస్తాడని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని ఉద్ఘాటించారు. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం దేవుడి పేరును వాడుకోవద్దని హితవు పలికారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ అడిగితే.. మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అడిగితే మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.

# ఇండియా కూటమి విజయం ఖాయం

మొదటిపేజీ తరువాయి..

శూన్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్





రెడ్డి ప్రకటించారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. భాజపా, భారస ..తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల విషయంలో జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు భాజపా ఏమీ చేయలేదు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది. దానిని జీర్ణించుకోలేకే భాజపా ఏదేదో మాట్లాడుతోంది. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఈ ఎన్నికల్లో మేం అద్భుత విజయం సాధించడం ఖాయం. మా పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని అనేక సర్వేలు చెబుతున్నాయని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్దాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు.

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర



మొదటిపేజీ తరువాయి..

నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముందు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు. దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దేశంలోని నిరుపేదలు ఎంత మంది ఉన్నారో వారందరి పేరు మీద జాబితా తయారు చేయబడుతుందని అన్నారు.ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళను ఎంపిక చేసి ఆమెకు రూ. లక్ష డిపాజిట్ చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ అకౌంట్ లో రూ. 8500 జమ చేయబడతాయని తెలిపారు. చదవు కోసం ఇంటి ఖర్చుల కోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కదెబ్బతో దేశంలోని పేదరికాన్ని తరిమేసిన వాళ్లమౌతామని తెలిపారు. మోదీ కోట్ల మంది ఉవకులను నిరుద్యోగులను చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టీం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడించి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఇన్ చార్జి దీప దాస్ మున్సి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ప్రస్తుత ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఓ వర్గం రాజ్యాంగాన్ని రక్షించాలనుకుంటుంటే.. మరో సమూహం రాజ్యాంగం అవసరం లేదు, రద్దు చేస్తామని చెబుతోందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ సరూర్ నగర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర సభలో రాహుల్ ప్రసంగించారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు.. ఇలా అన్నీ రాజ్యాంగం ద్వారానే వచ్చాయని, అలాంటి రాజ్యాంగంతోపాటు రిజర్వేషన్లను కూడా రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహామహా మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారు. అందుకే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారు. రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని, దాన్ని అడ్డుకుని తీరుతామని రాహుల్‌గాంధీ అన్నారు. రాజ్యాంగం అనేది భారతీయుల ఆత్మ అని...అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ నేతలు మార్చుతామని అంటున్నారని చెప్పారు. రిజర్వేషన్లను రద్దు చేసేందుకే ప్రభుత్వరంగ సంస్థలను విక్రయిస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పైన ఉందని చెప్పారు. మోదీ పదేళ్ల పాలనలో 20మంది బడా వ్యాపారులను బిలియనీర్లను చేశారని విమర్శించారు రాహుల్. మోదీ గత పదేళ్లుగా దేశ సంపదనంతా అంబానీ, అదానీల చేతిలో పెట్టారన్నారు. మోదీ గత పదేళ్లుగా దేశ సంపదనంతా అంబానీ, అదానీల చేతిలో పెట్టారు. వారికి రూ.16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి రాష్ట్రంలో పేదల వివరాలు సేకరిస్తుంది. పేదల జాబితా తయారు చేసి, ప్రతి కుటుంబంలోని మహిళ ఖాతాలో రూ.లక్ష వేస్తాం. అని హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ ధనికులకు రూ.లక్షల కోట్లు దోచి పెట్టారు. ధనికులకు ఇచ్చిన డబ్బును మేం పేద మహిళల ఖాతాల్లో వేస్తాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ, మద్దతు ధర అనే రెండు ప్రధాన హామీలు ఉన్నాయి. పట్టభద్రులు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతోపాటు నైపుణ్య శిక్షణ ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు రూ.8,500 శిక్షణ భృతి అందిస్తాం. ఉపాధి హామీ పథకంలో ఇచ్చే రోజువారీ కూలీని రూ.400కు పెంచుతాం అని రాహుల్ హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే మహిళలందర్నీ లక్షాధికారులను చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల అకౌంట్లో లక్ష రూపాయలు వేస్తామని తెలిపారు. ప్రపంచంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదని.. విప్లవాత్మకమైన మార్పుకు తాము శ్రీకారం చూడతున్నామని చెప్పారు. అంతేకాకుండా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామని.. రైతుల రుణమాఫీ చేస్తామన్నారు రాహుల్. రైతులకు మద్దతు ధరను చట్టబద్ధత చేస్తామని తెలిపారు. నిరుద్యోగుల కోసం తాము అద్భుతమైన పథకాన్ని తీసుకువస్తున్నామని అన్నారు రాహుల్ గాంధీ. డిగ్రీ చదివిన ప్రతీ ఒక్కరికి శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామన్నారు. ప్రభుత్వ కాలేజీలు, వర్సిటీల్లో ఈ పక్రియ ఉంటుందని చెప్పారు.

## ప్రాణాలు తీసిన ఈతసరదా

మొదటిపేజీ తరువాయి..

గాలిస్తున్నారు. కాగా, పిల్లల మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముగిసిన పట్టబద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈసీ ఈ స్థానానికి షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసి, రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ, తమకు మద్దతివ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.


## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

మొదటిపేజీ తరువాయి..

మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజ్రీవాల్... ఈ తరహా పద్ధతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది. ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది. అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా.. వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది.ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వవద్దంటూ.. సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ.. ÷ళ్లైపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

మొదటిపేజీ తరువాయి..



ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి- దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్టంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## Format C-1

### DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Deva Sikhamani,** 12-41, Ameenpur, Sangareddy

Name of Political Party : **Dharma Samaj Party**

Name of Election : **Loksabha**

*Name of Constituency : **Zaheerabad-05**

I, **Deva Sikhamani . T** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No. | Name of Court | Case No. & dated | Status of case(s) | Section(s) Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | PDF Court, SRD | 711/22 | Appearance | 120B, 386, 448, 363, 324 342, 506 R/W 34 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL | Not Applicable | Not applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **Deva Sikhamani,** Zaheerabad-05 Loksabha Constituency

## గడ్డం వంశీకృష్ణ కు భారీ మెజారిటీ ఖాయం

మందమర్రి , మే 09(ప్రజాజ్యోతి) : వంశీకృష్ణకు భారీ మెజారిటీ వస్తుందని మంచిర్యాల జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు హైమావతి స్పష్టం చేశారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దత్తుగా మందమర్రి 3వ జోన్ కేంద్రంగా గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించిన అనంతరం నల్లాల దంపతుల గృహం వద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటు



చేశారు. ఈ సందర్భంగా చెన్నూర్ ఎన్నికల ఇంచార్జి నాయకురాల హైమావతి మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణ కమిట్మెంట్ ఉన్న యువ నేత అంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ మనుగడలో యువ నేతగా నాడు కాకా కార్యకర్త నుండి దేశం గర్వించదగ్గ నేతగా ఎదిగిన తీరు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి గడ్డం కుటుంబం కాంట్రిబ్యూషన్ ఎంతగానో ఉందని ఒకానొక దశలో ఇందిరాగాంధీకి కాకా అండగా నిలిచారని గుర్తు చేశారు. అనంతరం నల్లాల ఓదెలు భాగ్యలక్ష్మి దంపతులు మాట్లాడుతూ కార్మిక ప్రాంతం కటిక పేదరికంతో కొట్టుమిట్టాడుతోందని ఈ ప్రాంతంలో అన్ని అర్హతలు హక్కులు ఉండి అవకాశాలు లేక నిరుద్యోగం తాండవిస్తోందని అన్నారు. చిన్న వయస్సులో యువ పారిశ్రామికవేత్తగా వంశీకృష్ణ తన స్వయం ప్రతిభ ఆత్మవిశ్వాసంతో ఆకాశమంత ఎత్తుకు ఎదిగారని ఎంతో గుర్తింపు పొందారని అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు వంశీకృష్ణ ఓ వరం అంటూ స్పష్టం చేస్తూ ప్రజలు ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదిజాంబవ సమావేశంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి , మే 09(ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా మందమర్రి శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ కేంద్రంగా గురువారం సాయంత్రం ఆదిజాంబవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు జెడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు భాగ్యలక్ష్మి దంపతులు మాట్లాడుతూ 20 సంవత్సరాల రాజకీయం సింగరేణి గని కార్మికుడు అంటూ కొప్పుల చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉ



దన్నారు. సింగరేణి అంపశయ్య మీద ఉన్నప్పుడు స్వర్గీయ కాకా కార్మిక లోకానికి అండగా నిలిచిన తీరు కొప్పుల మర్చిపోవడం మంచిది కాదన్నారు. కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంతానికి చేసింది ఏమి లేదని స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి పేదరిక నిర్మూలనకు చిరునామాగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆదిజాంబవ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆదిజాంబవ సేవా సంఘం ఆధ్వర్యంలో అక్కడి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాజిక సేవలో ముందున్న విషయం గుర్తు చేశారు. వాసాల శంకర్, బీదునూరి శంకర్, అవునూరి పోశం, వేదిక అధ్యక్షుడు సునీల్, రాజనర్సు, పులరీ లక్ష్మణ్ లు సంఘం ఏర్పాటుకు కార్యక్రమం నిర్వహణకు ఎంతగానో శ్రమించారని అన్నారు. మిర్యాలగూడలోని పరిశ్రమలో నిరుపేదలకు ఉపాధి కల్పించిన అంశాన్ని గుర్తు చేశారు. ఆదిజాంబవ సంఘానికి కార్యాలయం, త్యాగ మృతుల స్థూపాలు, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత వంటి సమస్యలు సున్నితమైన అంశాలపై అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇరువురాల వెంకన్న, బర్చల భీమన్న, కంబాల రాజనర్సు, దాసరి ఎల్లారం, కాసిపెట్ తిరుపతి, జంగపల్లి రాజేశం, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి

రామకృష్ణాపూర్, మే 8, ప్రజాజ్యోతి:

విద్యుత్ ఘాతంతో పాడి గేదే మృతి చెందిన సంఘటన కోటేశ్వరరావు పల్లె గ్రామం ప్రాంత శివారులో గురువారం చోటు చేసుకుంది. సాయంత్రం భారీ



ఈదురు గాలులతో పొలంలోని మెయిన్ వైర్ లైన్ తెగి పడిపోయింది. కనవేని కుమార్ కు చెందిన పాడి గేదెను మేతకు తీసుకెళ్లగా పొలంలో తెగిపడిన మెయిన్ లైన్ విద్యుత్ తీగ తలిగి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేద విలువ సుమారు 90 వేలు ఉంటుందని, పోషణలు విలువగల గేదె మరణించడంతో కుటుంబ సభ్యులు వాపోయారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

నేరడిగొండ మే 9(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో గురువారం తేజపూర్ మాజీ సర్పంచ్ అన్నెల నారాయణ,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరానని, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అడే గజేందర్,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పడం జరిగిందని పేర్కొన్నారు,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రపోల్చందర్ రెడ్డి, జిల్లా నాయకులు పసుల చంటి, కొమరం కోటేష్, బద్దం పోతారెడ్డి,రాజు రెడ్డి, సాయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గోమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

మందమర్రి , మే 09(ప్రజాజ్యోతి) : పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోమాస శ్రీనివాస్ ను గెలిపించాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పట్టణంలోని సాయి మిత్ర గార్డెన్స్ లో జరిగిన మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగ లను మోసం చేశారని, అధికారంలో ఉన్న పదేళ్లలో మాదిగలనెప్పుడు బిఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆగర్భ శ్రీమంతుడుకి, పేదవాడికి జరుగుతున్న పార్లమెంట్ యుద్ధంలో మన ఓటు మనమే వేసుకొని గోమాస శ్రీనివాస్ ను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిజెపిపై అసత్య ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు చేసిన న్యాయం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవలేదని బిజెపి ప్రభుత్వం రాగానే అంబేద్కర్ రాజ్యాంగం ను అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలోని మూడు పార్లమెంట్ ఎస్సీ నియోజకవర్గాల్లో అభ్యర్థులుగా ఒక్క మాదిగకు సీటు ఇవ్వకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీని మాదిగలంతా బొంద పెడతారని అన్నారు. అనంతరం పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత మాట్లాడుతూ.. బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, భారతదేశం బాగుండాలంటే కేంద్రంలో మూడవసారి మోదీ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి,



ఆర్ముల్ల పోశం, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ, సీనియర్ నాయకులు శ్యాంసుందర్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి దుర్గం అశోక్ చేరికల కమిటీ నాయకులు అందుగుల శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, కాసాని నాగేశ్వరరావు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెరువులనే దోచేస్తున్నారు


### – ఇటుక బట్టీలకు యాదేశ్చగా చెరువుల్లో మట్టి తరలింపు
### – సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా చర్యలు శూన్యం

ప్రజాజ్యోతి మే 09(చెన్నూరు)

అక్రమ ఇటుక బట్టీలు నిర్వహించడమే కాకుండా చెరువుల్లో మట్టిని సైతం ఎలాంటి అనుమతులు లేకుండానే దోచేసుసుకుంటున్నారు. అధికార పార్టీ అండదండలతో పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు



లంబడిపల్లి గ్రామ సమీపంలో గల మలవేన కుంట నుండి రాత్రి వేళల్లో జేసీబీల ద్వారా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని ఇటుక బట్టీకి తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇటుక బట్టీ నిర్వాహకుడి కుమారుడు ఓ ప్రభుత్వ ఉద్యోగి కాగా అక్రమ ఇటుక బట్టీని అడ్డుకోవాల్సిన అధికారులు సైతం మామూలుగానే తీసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని ఇటుక బట్టీలు నిర్వహిస్తూనే సమీప చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే విషయాన్ని అధికారులకు సమాచారం అందించినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీలు కాల్చే క్రమంలో వాటి నుండి. వెలుపడే విషపూరితమైన పొగ కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జనావాస ప్రాంతాలకు దాదాపు 5కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా, బట్టి నిబంధనను



భేఖతర్ చేసి లంబడిపల్లి గ్రామానికి కూతవేటు దూరంలోనే నిర్వహిస్తుండగా, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు నుండి చేపడుతున్న మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసి, అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బీజేపీకి ఓటేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమే..?

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

ఆదిలాబాద్ బ్యూరో మే 9, (ప్రజా జ్యోతి)

బీజేపీ నాలుగు వందల సీట్ల టార్గెట్ వెనుక ఓ పెద్ద కుట్ర ఉందని, పొరపాటున మళ్లీ ఆ పార్టీకి ఓటేస్తే భవిష్యత్తు ప్రశ్నా ర్థకమేనని మాజీ ఎమ్మెల్సీ రా ములు నాయక్ అన్నారు. ఆ పార్టీ నాలుగు వందలసీట్లు సా ధించి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా రద్దుచే సే ప్రమాదముందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడారు. బీజేపీ కుట్రల ను కాంగ్రెస్ పార్టీ ఎండగడు తుందని, ఆ పార్టీ ఆశించినట్టు ఏంజరగదని అన్నారు. ఈసారి ఎన్డీఏ కూటమికి 200 సీట్లు కూడా రావన్నారు. ఏ ప్రభుత్వ మైనా పదేళ్ల కంటే ఎక్కువ కా లం కొనసాగలేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా పదేళ్లు పాలిం చి ప్రతిపక్షంలో కూర్చుందని అ న్నారు. అలాగే కేంద్రంలోనూ బీజేపీ పదేళ్ల పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని హిత వు పలికారు.అక్కడ ఖచ్చితం గా తమ ప్రభుత్వం ఏర్పడబో తుందని, రాహుల్ గాంధీ ప్రధా ని కావడం ఖాయమని పేర్కొ న్నారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎ స్ వీఆర్ఎస్ తీసుకుందని, ఆ పార్టీ ఇక ఎప్పటికీ కోలుకోలేద న్నారు. మరో పదేళ్ల పాటు ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉండబోతుందని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన సాగుతోందని, మంచి సుపరి పాలన అందిస్తున్నారని తెలి పారు. ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే నెరవేర్చారని గుర్తు చేశారు. మిగిలినవాటిని కూడా త్వరలోనే అమలు చేస్తారని పే ర్కొన్నారు. బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల ను విభజించి పాలిస్తోందని అ న్నారు. మళ్లీ ఇప్పుడు రిజర్వేష న్లు రద్దుచేసి బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మై నార్టీల మనుగడను ప్రశ్నార్థకం గా మార్చేందుకు కుట్ర పన్ను తోందని ధ్వజమెత్తారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం మార్చాల ని యోచిస్తోందన్నారు. దీని వె నుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో ప్రజలు అర్థం చేసు కోవాల్సిన అవసరముందన్నా రు. కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశం లోనే అభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల సంక్షేమమే



ధ్యేయ మని అన్నారు. ఈ మీడియా సమావేశంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సి లర్లు కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, జాఫర్ అహ్మద్, ఎన్ ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ సుకేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సౌదాని భూమన్న యాదవ్, ఖయ్యూం, తదితరులు పాల్గొ న్నారు.

## గ్రామలు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### ఆదివాసి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సిరికొండ రూరల్ మే 9, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలవబోతున్నారని లక్ష ఓట్ల కు పైగా మెజార్టీ కోసం ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని మండల నాయకులు అన్నారు. పార్లమెం ట్ ఎన్నికల్లో



ప్రచారంలో భాగంగా గురువారం సిరికొండ మండలంలోని నారాయణ పూ ర్, ఫకీర్ పెట్, రాజుల్ గూడ, చిన్న గోధుమల, పెద్ద గోధుమ ల, నేరడి గొండ (జి ) జెండాగూ డ తదితర గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొని పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవే శపెట్టిన పలు సంక్షేమ పథకాల ను వివరించారు. ఈ సందర్భం గా కొమరం భీమ్ ఆశయ సా ధన కమిటీ అధ్యక్షుడు కోట్నాక్ పాండు మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నా యకత్వాన ఏర్పాటైన కాంగ్రెసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ,500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు, వంటి గ్యారెం టీలు ఇప్పటికే అమలయ్యాయ ని, ఈ ఎన్నికల అనంతరం మి గిలిన సంక్షేమ పథకాలు తో పా టు తెలంగాణ రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపిస్తామని వివరించారు. కేంద్రంలో కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుప రిచిన ఐదు గ్యారంటీలను త ప్పకుండా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. పదేళ్లుగా పా లించిన బిజెపి దేశంలో ఎలాం టి అభివృద్ధి సాధించలేదని, కే వలంకుల మతాల మధ్య చి చ్చులు పెట్టి దేవుని పేరు చెప్పి ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. బి ఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరా లు అధికారంలో ఉన్న గ్రామాల లో ఎలాంటి అభివృద్ధి చేయలే కపోయారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రా జ్యంలో సాధించిన అభివృద్ధి మరోసారి రేవంత్ రెడ్డి నాయక త్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకా లకు శ్రీకారం చుట్టిందని అన్నా రు. గ్రామాలు అభివృద్ధి జరగా లంటే కాంగ్రెస్ కే ఓటు వేసి అధి క మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షు డు కుమరం యాదవ్ రావ్, కుమరం భీం ఆశయ



సాధన కమిటీ అధ్యక్షుడు కొట్నక్ పాం డు, సిరికొండ మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ రంజాన్, పలు వురు కాంగ్రెస్ కార్యకర్తలు, కుమరం రఘురాం, పెందుర్ అనిల్ కుమార్, రీమ్మ సార్మేడి అమృత్ రావ్,జంగు, తెలంగరా వ్,,భారిక్ రావ్, రాజారాం కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

### సిరిచెల్మ లో పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా సిరిచెల్మ కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో పలువురు బి ఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెంది న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఎండీ అజీమ్ మా ట్లాడుతూ పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అదిలా బాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్ల పనిచేస్తూ తన గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాండు, ఎం డి రషీద్, అమృత్ రావు , లచ్చు మాజీ సర్పంచ్ , సిరిచెల్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, మారుతి, బందు, ముకారం , జాఫర్ బాయ్, నూరు, అమ్బు ల్ కం జపాన్, సుభాష్, మైబు క్, జోష్ , ప్రవీణ్ కుమార్, మ సీం, మసూద్ తదితరులు దా దాపు 30 మంది కాంగ్రెస్ కం దువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## నర్సాపూర్( జి) మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

### పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారం స్పీడు పెంచిన న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి. మే 9

నిర్మల్ జిల్లా కేంద్రం నర్సాపూర్ (జి) మండలం లోని అంబకంటి తిమ్మాపూర్ గొల్ల మాడ గ్రామాలలో పార్లమెంటు ఎన్నికలు సమర్థిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్రం సుగుణక్క ను గెలుపే లక్ష్యంగా ప్రచారంలో బార్ కౌన్సిల్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి బృందం ప్రచారంలో వేగంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభిమానులు ప్రచారంలో భాగంగా న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్రం సుగుణక్క చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల రిజర్వేషన్లు అంశంపై కార్మిక



కర్షక విద్యార్థి మేధావులు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ను గెలిపించాలి400 పై అబద్ధాలు చెప్పేది బిజెపిని చిత్తుగా ఓడించాలిబిజెపి టిఆర్ఎస్ ను ప్రజలు ఎవరు నమ్మేస్థితిలో లేరుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి అదిలాబాద్ గొంతు పార్లమెంట్లో వినిపించే అభివృద్ధికి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు కాంబ్లే సూర్యకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వ్యాపారవేత్త సత్యనారాయణ మాజీ జెడ్పీ చైర్మన్ జుట్టు అశోక్ మాజీ జెడ్పిటిసి బుచ్చన్న మాజీ మండల అధ్యక్షుడు గోజారాం అంబకంటి సర్పంచ్ ప్రవీణ్ రైతు స్వరాజ్య వేదిక కందుల రెడ్డి బుర్రన్న రమాకాంత్ రాకేష్ ఆంజనేయులు ఆనంద్ శశి మాల చంద్రకళ భవాని తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోడీ వల్లనే గ్రామాల అభివృద్ధి

### సిర్పూర్(యు) మండలంలో అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్య ర్థి గోడం నగేష్ విస్తృత ప్రచారం కమలంపువ్వు గుర్తుకు ఓటువే సి ఆశీర్వదించాలని పిలుపు

ఆదిలాబాద్ బ్యూరో మే 9 (ప్రజా జ్యోతి)

కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతా యని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని బిజె పి ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. గురువారం సిర్పూర్ (యు) మండలంలో విస్తృతంగా పర్య టిస్తూ జోరుగా ప్రచార





కార్యక్ర మాలలో పాల్గొన్నారు. అదిలా బాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గో డం నగేష్ మండలంలోని నే ట్నూర్, ముంజిగూడ, బాండే యేర్ గ్రామాలలో పర్యటిస్తూ కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థిం చారు. గ్రామస్థులతో సమావేశ మై గతంలో తాను మంత్రిగా, ఎంపీగా పనిచేసినప్పుడు స్థా నికంగా చేసిన అభివృద్ధి పను లను వివరించారు.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజే పీ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి,దేశం మరింత పురోగ తి సాధించాలన్నా, దేశం సురక్షి తంగా,సుభిక్షంగా ఉండాలన్నా మరోసారి కేంద్రంలో బీజేపీ ప్ర భుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని, నరేంద్రమోదీ ని మరోసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా కమలంపువ్వు గుర్తు కు ఓటువేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ అదిలాబాద్ జి ల్లా అధ్యక్షులు పతాంగే బ్రహ్మా నంద్, ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ కోట్నాక్ విజయ్, పార్టీ మండల బాధ్యులు, బీజే పీ సీనియర్ నాయకులు, తది తరులు పాల్గొన్నారు.

## ఆసీఫాబాద్ బిజెపి కి బిగ్ షాక్

ఆదిలాబాద్ బ్యూరో మే 9, (ప్రజా జ్యోతి)

కొమురం భీం ఆసీఫాబాద్ బిజెపి కి బిగ్ షాక్ తగిలింది. ఆ జిల్లా సీనియర్ నాయ కుడు అజ్మీరా ఆత్మారాం నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.అజ్మీరా ఆత్మరాం నాయక్ ని గురువా రం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ముఖ్య మంత్రి రేవం త్ రెడ్డి ఆహ్వానించారు. అజ్మీరా ఆత్మారాం నాయక్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు, 2018, 2023 రెండు దఫాలుగా భారతీయ జనతా పార్టీ బీఫామ్ పై అసిఫాబాద్ నియోజవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేశారు. తన రాష్ట్ర కార్యవర్గ సభ్యత్వానికి, ప్రాథ మిక కేపీసీల సభ్యత్వానికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రె స్ పార్టీ లో చేరినట్లు ప్రకటిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్య క్రమాలు బడుగు బలహీన వ ర్గాలు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను ఇచ్చి ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సు లతో ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గిరిజన ముద్దుబిడ్డ సీతక్క ఆశీస్సులతో, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కాం గ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపా రు.రాబోయే పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజా ర్టీతో గెలిపిస్తామని అన్నారు. ఆయన తో పాటు సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు, భార తీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ గుగులోతు రవి నా యక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహబూబ్ అలీ, సేవాలాల్ సేన జిల్లా నాయకు లు జరుకుల తిరుపతి, భారతీ య జనతా పార్టీ యువ నాయ కులు మోహన్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు బోదాసు వెంక టి, సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఈనెల 13న పోలింగ్ సందర్భంగా కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 09 : ఈ నెల 13న, పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా కార్మికులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా కార్మిక శాఖ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న,సోమవారం వివిధ సంస్థలు,దుకాణాలు, కర్మాగారాలు,పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని, కార్మికులు అందరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎర్రగుంట చెరువు ను పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
కురివిసెట్టి కాలనీ లో గల ఎర్రగుంట చెరువును స్థానిక నాయకులతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఎర్రగుంట చెరువును శుద్ధి చేయాలని ఇక్కడ ఇండ్ల



మధ్య దుర్గంధం వెదజల్లుతుందని , ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి, ఎర్రగుంట చెరువును కాలనీ వాసులకు కాస్త ఉపశమనం కలిగించేందుకు పనిచేయాలని ఈ నెల 13 తర్వాత తాత్కాలిక ప్రాతిపాదికన శుద్ధి చేసి, అనంతరం, ఎర్రగుంట్ల చెరువు ను శుద్ధి చేయుటకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శాంతన్న, బుద్ధారం సుధాకర్ రెడ్డి, అరుణ్ కుమార్, శ్రావణ్ కుమార్, జి రఘు, పి చిన్న, నక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కోసమే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఓటు వేయండి ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మన పాలమూరు భవిష్యత్తు కోసమే కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ఓటు వేయండి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. విష్ణు కన్వెన్షన్ హాల్ లో గురు వారం జరిగిన జాంద్ర ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ఎన్నికలు పాలమూరు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయని, మనమిచ్చే తీర్పు కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు ఎంతో క్లిష్టమైన ఎన్నికలే కాదు మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు అని ఆయన చెప్పారు. కాబట్టి మనకోసం మనలను మనం గెలిపించుకునే ఎన్నికలు మనం గెలిస్తేనే ఆ గెలుపు వల్ల కలిగే అనుభూతి వర్ణనాతీతం, అందుకే మనం మనకోసం పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్, కృష్ణ, జగదీష్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక తెలంగాణ తప్ప కాంగ్రెస్ పార్టీ ఎక్కడ లేదు డీకే అరుణ

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం లో గురు వారం డీకే అరుణ ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ దేశంలో కర్ణాటక, తెలంగాణ తప్ప కాంగ్రెస్ పార్టీ ఎక్కడ లేదని, ప్రధానమంత్రి ఎవరు ఉండాలో నిర్ణయించే ఎన్నికలని, దేశంలో మంచి నాయకుడు ఉంటేనే మనం మంచిగా ఉంటామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి జరిగిందంటే అది నా కృషివల్లే అని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏనాడైనా రేవంత్ రెడ్డి మాట్లాడారా అని ప్రశ్నించారు.

## మద్దూర్ లో ఇంటింట ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే09:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జి ఏనుముల తిరుపతిరెడ్డి,ఆదేశాల మేరకు మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్లావంశీచందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మద్దూరు మండల కేంద్రంలో మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల గురించి వివరిస్తూ తెలంగాణ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాల పనుల గురించి వివరిస్తూ కడప కడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. చల్ల వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కొడంగల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు.ప్రచారంలో భాగంగా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అన్నారు.చల్లవంశీ చందర్ రెడ్డిని తప్పకుండా పార్లమెంటుకు పంపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో యండి.రహీం,హుసేన్,ఎండి.చాంద్ పాషా,హుస్మాన్,సలాం,దావుద్,మాగ్బుల్,కుతుప్ దిన్, రియాజ్, శబుదిన్, మొగులన,ఖాదర్,హన్వావార్,మద్దూరు మండల మైనార్టీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రాస్ ఓటింగ్ కారు కొంప మంచుతుందా..?

### పదేళ్ల అభివృద్ధి పనులు మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించేనా.!?
### కుట్ర రాజకీయాలు ఎరుగని నాయకుడు
### వేలమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యాపారవేత్త
### కష్టకాలంలో పార్టీని వీడని నిఖార్సైన నేత మన్నే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
కారు పార్టీకి పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లో క్రాస్ ఓటింగ్ తో కొంప మునుగుతుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కొలువు దీరిన కేసీఆర్ ప్రభుత్వం వరుసగా రెండు పర్యాయాలు అధికారం చేపట్టింది. రాష్ట్రంలో మార్పు పేరుతో ప్రజలు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పట్టం కట్టారు. బిఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ఒంటి చేత్తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసింది. దీంతో ఇప్పటికీ కూడా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్, ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కొలువు దీరడంతో గాలి కాంగ్రెస్ వైపు మళ్ళింది. కానీ ఆ ముచ్చట ఎన్నో రోజులు నిలువలేదు, ఆ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు వందరోజులు పూర్తయిన అరకొర పథకాలను అమలు చేయడంతో నాలుగు నెలల కాలంలోనే ఆ పార్టీపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురైంది. దీంతో పార్లమెంటు ఎన్నికలు రావడం పాలమూరు సీట్టింగ్ ఎంపీ అయిన పాలమూరు జిల్లా వాసి, కుట్ర రాజకీయాలు తెలియని సౌమ్యుడైన మన్నె శ్రీనివాస్ రెడ్డికే కేసీఆర్ మళ్ళీ పార్టీ టికెట్ ఇచ్చారు. పార్టీ కష్ట కాలంలో ఉంది మళ్లీ ఎందుకు ఎన్నికల బరిలో ఉన్నావని అతని శ్రేయోభిలాషులు ఇంటి వారు వారించిన పార్టీని వీడలేదు సరి కదా తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంతో పాటు అయిదు ఏండ్ల కాలంలో ఎంపీగా పాలమూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, తన సేవలు, మంచితనమే తనను గెలిపిస్తాయనే నమ్మకంతో బరిలో నిలిచి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



**పదేళ్ల అభివృద్ధి పనులే మన్నెను గెలిపిస్తాయా.?**

ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి పేద వాడి ఇంటికి పెద్ద కుమారుడిగా, మేనమామగా, ఇంటి పెద్దగా ప్రజల మన్ననలను చూరగొన్న కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో పాలమూరు పార్లమెంటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని మన్నె శ్రీనివాస్ రెడ్డి పాలమూరు ప్రజల పట్ల ఎంతో నమ్మకంతో ముందుకు వెళుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి బిజెపికి క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలు లేకపోలేదని కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ బిజెపికి ఓటు వేసే విధంగా పావులు కదుపుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఓటు బ్యాంకు క్రాస్ ఓటింగ్ కాకుండా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు తగిన గట్టి చర్యలు చేపడితే మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలిచే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 13 న చేతి గుర్తుకు ఓటు వేసి ఈవిఎం డబ్బా నింపాలి

### అన్నం పెట్టే గుర్తు చెయ్యి గుర్తు
### ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు
### కేసిఆర్ బస్సు లు అమ్ముకుంటే రేవంత్ కొంటున్నాడు
### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరిగే 13 వ తేదీన ప్రతి ఒక్కరు అన్నం పెట్టే చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఈవిఎం డబ్బా నింపాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా



వంశీచంద్ రెడ్డి మిడ్జిల్ ఓటర్లను కోరారు. గురు వారం మండల కేంద్రము లో నిర్వహించిన కార్నర్ మీటింగ్, బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అన్నారు. మీటింగుకు అధిక సంఖ్యలో హాజరైనా కడుపు నింపారని, ఇదేవిధంగా 13 తారీకు నాడు చేతి గుర్తుకు ఓటేసి నా డబ్బా నింపాలని ఓటర్లను కోరారు, సీఎం రేవంత్ రెడ్డిని పాలమూరు జిల్లా వాసులు ఎవరు కలిసినా మిడ్జిల్ మండలం గురించే అడుగుతున్నారని, మిడ్జిల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాజాపూర్ మండలం కంటే మిడ్జిల్ మండలం ఎక్కువ మెజారిటీ ఇస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో ఛాలెంజ్ చేశారు. బస్సుల్లో రద్దీ ఎక్కువైందని ఓ మహిళ అడగడంతో సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి బస్సులను కొనుగోలు చేసినట్లు అవి రెండు నెలల్లో వస్తాయని, కేసిఆర్ కరోనా సమయంలో బస్సులను అమ్ముకున్నాడని ఆరోపించారు. గత పది సంవత్సరాల బిజెపి, బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడానికి ఐదు లక్షలు, దళితులకు, గిరిజనులకు ఆరు లక్షలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పి మోసం చేసిన నరేంద్ర మోడీకి చేతి గుర్తు మీద ఓటు వేసి దిమ్మ తిరిగే సమాధానమివ్వాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తే కరువు పనిని 150 రోజులకు పెంచి రోజు కూలి 400 చేస్తామని హామీ ఇచ్చారు. అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ మీ ఆశీర్వాదం వల్లే ఎమ్మెల్యేగా ఈ స్టేజి



మీద ఉన్నానని అన్నారు, కరెంటు బిల్లులు ఎవరు కట్టొద్దు, ఎవరైనా అడిగితే మా ఎమ్మెల్యేను అడగమని చెప్పాలన్నారు. మిడ్జిల్ మండలం నుండి పోటీ చేసిన రేవంత్ రెడ్డి సిఎం అయ్యిండు, నేను ఎమ్మెల్యే అయిన, ఇప్పుడు కూడా వంశీచంద్ రెడ్డిని మిడ్జిల్ మండల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మనం రోజు కూలికి పోయి 400 సంపాదిస్తే బీఆర్ఎస్ నాయకులు జడ్చర్లలో పందుల దందా చేసి కోటిన్నర సంపాదించారని దొంగలను దొరకబెట్టితే మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫోన్ చేసి వారిని విడిచి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈనెల 13న చేతి గుర్తు మీద ఓటు వేసి వంశన్నను ఢిల్లీ కి పంపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రబ్బాని, మాజీ జెడ్పీటీసీ భీమయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, ఎంపిటిసిలు గౌస్, నర్సింహ, సీపీఐ సీపీఎం నాయకులు రాములు, జగన్, కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, పర్వతాలు, మల్లికార్జున్ రెడ్డి, బాలస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ, హరి గౌడ్, జులపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులందరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా

### - బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలి
### - రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయం
### - యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మే 09 (ప్రజా జ్యోతి):
తనను ఎమ్మెల్యేగా గెలిపించడంలో ప్రధాన పాత్ర పోషించిన యాదవులందరినీ తన గుండెల్లో పెట్టి చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఏర్పాటుచేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాదవులు అనుకుంటే రాజకీయ భవితవ్యాలే మారిపోతాయని మాయమాటలు నమ్మి బిజెపి, బీఆర్ఎస్ లకు ఓటేస్తే ఐదేళ్లు మనం వెనక్కి వెళ్ళిపోవాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవికి తమ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదిస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు. రానున్న ఐదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యేగా తాను ఎంపీగా మల్లు రవి ఉంటే వనపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. యాదవులకు గొర్రెల పంపిణీ చేస్తామని ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేసిన బీఆర్ఎస్ మాయమాటలు నమ్మకూడదని ఆయన సూచించారు. వేలకు వేలు డీడీలు చెల్లించి గొర్రెలు వస్తాయని ఇంతకాలం నుంచో ఎదురుచూస్తున్న యాదవుల సోదరులకు బీఆర్ఎస్ పార్టీ మొండిచేయి చూపించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే యాదవ సోదరులకు అండదండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యేగా నేను కొనసాగినంత కాలం యాదవులకు ప్రభుత్వ పరంగా సహకారాలు అందజేస్తానని ఆయన యాదవులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు జి వెంకటయ్య యాదవ్,



జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, నక్క రాములు లక్ష్మి రవి యాదవ్ జంపన్న యాదవ్, శరవంద, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సీఎం రేవంత్ జన జాతరసభను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి):
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభకు పెద్దఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, పది లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ లాంటి గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. రైతుభరోసాకింద రైతులందరి అకౌంట్లలో నిధులు జమ చేశామని, ఆగస్ట్ 15వ తేదీలోపు 2 లక్షల రైతు రుణమాఫీ సైతం



చేస్తున్నామని అన్నారు. కేవలం ఈదురు గాలులకు కరెంట్ స్థంభాలు పడిపోయి కరెంట్ పోతే.. వాటిని కరెంట్ కోతలుగా బీఆర్ఎస్, బిజెపి పార్టీలు విమర్శిస్తోందని, ఇలాంటి వాటికి మక్తల్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెబుతారని అన్నారు. శుక్రవారం సాయంత్రం 3.30 గంటలకు నిర్వహించనున్న బహిరంగసభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నేతలు బాలక్రిష్ణారెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, ఎ.రవికుమార్, చెన్నయ్యసాగర్, అయూబ్ ఖాన్, కల్లూరి గోవర్ధన్, నాగరాజు పాల్గొన్నారు.

## పవిత్రమైన లక్ష్యం కోసమే ఈ గుడి గంటలు కార్యక్రమం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పవిత్రమైన లక్ష్యం కోసమే ఈ గుడి గంటలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ నెల 13 న జరిగే పార్లమెంటు ఎన్నికలలలో వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం బూత్ పరిధిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణం అంటేనే ఎంతో పవిత్రమైనదని అలాంటి పవిత్రమైన ప్రదేశం లో స్వార్థం లేని లక్ష్యం కోసం ఈరోజు పాలమూరు ప్రజలంతా గుడిగంటలు అనే యాగం చేస్తున్నాం అని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికలు ఏ వ్యక్తి కోసమో, ఏ పార్టీ కోసమో కాదు రేవంత్ రెడ్డి గౌరవాన్ని పెంచే ఎన్నికలు, మన భవిష్యత్తును నిర్ణయించే



ఎన్నికలు. మన పాలమూరు అభివృద్ధి ని నిర్ణయించే ఎన్నికలు అని ఆయన అన్నారు. మన పాలమూరు లో ఎంతటి అభివృద్ధి అయినా చేసుకునే గొప్ప అవకాశాన్ని జారవిడుచుకోరాదని విజ్ఞత తోటి ఆలోచన చేసి, మన భావితరాలకు మేలుచేసే ఆలోచన చేయండి అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భగవంతుడు తను అన్ని సందర్భాల్లోనూ మన తోడు ఉండలేడు కానీ, వివిధ రూపాల్లో మన తోడుగా ఉంటాడని, ఆ తోడు ఇప్పుడు రేవంత్ రెడ్డి రూపంలో ఉందని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ భగవంతుడు మన 70 సంవత్సరాల మన ఆడబిడ్డల కన్నీరు చూసి కరిగిపోయాడో, రైతుల గోసను చూసి చలించాడో, పేదల బాధను చూసి కరునించాడో తెలియదు కానీ, మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి పాలమూరు అభివృద్ధి చేయమని వీలునామా రాసి పంపించారు. ఇంతకు మించిన అవకాశం వెనుబడిన పాలమూరు జిల్లాకు భవిష్యత్తు లో వస్తుందో లేదో తెలియదు. కాబట్టి ఓటు విలువ తెలిసిన ప్రతి ఒక్కరికి మనవి చేస్తున్నా వివేకం తో, విజ్ఞత తోటి ఆలోచన చేసి పాలమూరు అభివృద్ధికి బాటలు వేసే ఎన్నికలు ఇవి, పాలమూరు అభివృద్ధి కోసం మనందరం సమిధలుగా మారి కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటుపడుదాం అని, వంశీచంద్ రెడ్డి విజయాన్ని రేవంత్ రెడ్డి కి రిటర్న్ గిఫ్ట్ గా ఇద్దాం అని పాలమూరు ఓటర్లందరికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వీడి బీజేపీ లో చేరిన సామాన్ పల్లి గ్రామస్తులు


మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 09 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని సామాన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో



భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో కొండయ్య మాట్లాడుతూ గ్రామ పెద్దలు యువకులు ఉత్సాహంగా బిజెపిలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు ప్రకటించారు. కొత్త పాత అనే తేడా లేకుండా పార్టీ కార్యకర్తలంతా బిజెపి పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ గెలుపుకు కృషి చేయాలి అన్నారు. పార్టీలో చేరిన వారిలో మెట్ల చెన్నప్ప, చిన్న భీమన్న గౌడ్, బసవరాజ్ గౌడ్,, భాస్కర్, చిన్న తిప్పన్న, మహదేవప్ప, మోహన్ రావు, రాజోలి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట్రా రాములు, సత్య శ్రీనివాసులు, నరసింహులు, తిరుపతయ్య, కురుమయ్య , శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే09(ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణంలోని 24వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు నగర్ లో ప్రతి ఇంటికి వెళ్లిన ఆయన తప్పకుండా కారు గుర్తుకు ఓటేసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వంచించిందని,రూ.500 సిలిండర్ ఇవ్వలేదని,ఉచిత



కరెంటు ఇవ్వలేదని గుర్తు చేశారు.సౌభాగ్య లక్ష్మి ప్రతి మహిళకు 2500 ఇవ్వలేదని,చదువుకున్న పిల్లలకు స్కూటీలు ఇవ్వలేదని విమర్శించారు.24 గంటల కరెంటు లేదు,తాగడానికి మంచి నీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థత కాంగ్రెస్ ని ఓడించి..కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు తోట బాల్రాజ్,వెంకటయ్య గౌడ్, రాజశేఖర్, బాలయ్య, రామకృష్ణ, రఘునాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టండి

**✻ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి**

**మొగుళ్లపల్లి ఏప్రిల్ 09ప్రజాజ్యోతి:** అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టండని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల పథకం పేరుతో ప్రజలను మోసం చేశారని, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మహిళా సోదరీమణులను మోసం చేశాడని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టి, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్య. మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు, ఎంపిటిసి నరహరి కల్పన-సుధాకర్ రెడ్డి. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆళ్ల మాధవరెడ్డి, బీఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీతో మోరే రవీందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 09ప్రజాజ్యోతి:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భారతీయ జనతా పార్టీ.. యువనేత భూపాలపల్లి నియోజక వర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి బేటి అయ్యారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా వీరి మధ్య భేటీ ఏర్పడింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపోటములపై ఆరా తీశారు. ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా సైనికులు వలే పనిచేసేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని మోరే రవీందర్ రెడ్డికి ప్రధాని మోదీ సూచించినట్లు తెలిసింది.


## కడియం కావ్యను గెలిపించుకుందాం



**చిట్యాల( ప్రజా జ్యోతి) మే 9,** పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యనుభారీ మెజారిటీతో గెలిపించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేస్తూ వచ్చాయని ఆరోపించారు అనేక రకాలుగా ప్రజలను మోసపూరిత హామీలతో మభ్యపెడుతూ వస్తున్న బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసింద ని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు . 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో యూత్ ముఖ్య నాయకులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సొంత గూటికి రాజాబాబు

**మహాముత్తారం,మే 9. ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కమిటి కన్వీనర్ పక్కల రాజబాబు నేతకానీ జాతీయా యువజన అధ్యక్షులు గోమాస సచిన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసన సభ వ్యవహారల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.పక్కల రాజబాబు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మళ్లీ ఇప్పుడు తిరిగి సొంత గూటికి చేరాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు జాడి కీర్తి భాయ్ సీనియర్ కాంగ్రెస్, నేతకని రాష్ట్ర నాయకులు జాడి రాజయ్య మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రూబీన్ నాయక్, కార్యకర్తలు రాంచందర్ రవీందర్ పాల్గొన్నారు.



# బలరాం నాయక్ గెలుపు ఖాయం..

✻ భారీ ఆదిక్యం మన లక్ష్యం కావాలి
✻ జోరుగా మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రచారం
✻ మానుకోట కాంగ్రెస్ కి కంచుకోట
✻ హామీలను పక్కా అమలు చేస్తాం



**కేసముద్రం, మే 09 (ప్రజా జ్యోతి):** కేసముద్రం మండల కేంద్రంలో తోపాటు సబ్ స్టేషన్ తండ, బ్రహ్మంగారి తండ, గుడి తండ, మర్రి తండ, చెర్మల్ తండలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపు ఖాయమని భారీ ఆదిక్యం మన లక్ష్యం కావాలన్నారు. మళ్లీ మానుకోటను కాంగ్రెస్ కి కంచుకోటగా మార్చాలని ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్క అమలు చేస్తామని, పది సంవత్సరాలలో టిఆర్ఎస్ బిజెపి పార్టీ ఏమి చేసింది లేదని ఎద్దెవా చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రతి పార్టీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్,మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, పట్టణ అధ్యక్షులు రావుల మురళి, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమ- నాగేశ్వర్ రావు, మాజీ ఉప సర్పంచ్ బనోత్ వెంకన్న, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వసంత రావు,యూత్ కాంగ్రెస్ నియోజవర్గం ఉపాధ్యక్షులు అల్లం గణేష్,మాజీ సర్పంచ్ వెంకన్న, ఎంపీటీసీ బలు నాయక్,అల్లం నిరంజన్,బదవత్ సుమన్, తారల సుధాకర్, ఎండీ తజొద్దిన్,ఎండీ ఆయూబ్ ఖాన్,ఎండీ నవాజ్, వెలిశాలా కమల్, రషీద్ ఖాన్, సమ్మయ్య గౌడ్,బనోత్ నరేష్, శ్రీను బోడా విక్క, అరుణ్, అఖిల్, పనీ,మహేష్, సమీర్,భరత్, అభీ, చందు,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండా సురేశ్, యాకూబ్, బేలియ నాయక్,మామిడిచెట్టు మల్లయ్య, శ్రీను, ఇస్లేవత్ రాజు,రామచందర్, అంగోత్ బల, బనోత్ హనుమ, రాంచద్రు, ఎలేందర్, ఎండీ రియాజ్ మద రమేష్, తోట సుధాకర్, పరకాల కుమార్, మురళీ, బన్నిషెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఏకమై బిజెపిని గద్దెదించాలి

- బీసీ కులగణన చేయని బిజెపి బీసీలకు అవసరమా?
- ప్రధాని పర్యటనల్లో బీసీల ఊసేది
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 09ప్రజాజ్యోతి :** బీసీలు ఏకమై బిజెపిని గద్దె దించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ బీసీ కులస్తులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ కులగణన చేయని బిజెపి బీసీలకు అవసరమా..? ప్రధాని పర్యటనల్లో బీసీల ఊసేది..? అని ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు. గత 10 ఏళ్ల బిజెపి పాలన బీసీలకు చీకటి రోజులుగా మారిందని, బీసీలకు మేలు చేయని, బీసీల ఆకాంక్షలు నెరవేర్చని బిజెపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీసీలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 50% రిజర్వేషన్లు పెడతామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఈ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మండల్ కమిషన్ సిఫారస్ అమలు కాకుండా బిజెపి కుట్ర చేసిందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా, బీసీ కులగణన చేయకుండా అడుగడుగునా బీసీలకు బిజెపి పార్టీ అన్యాయం చేసిందన్నారు. బిజెపిని గద్దె దించి ఇండియా కూటమికి ఓటు వేయాలని ఆయన బీసీలను కోరారు. బీసీ ప్రధానమంత్రినని చెప్పుకుంటున్న నరేంద్ర మోదీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. పైగా ప్రధానిని అనేకసార్లు బీసీ సంఘాలు కలిసి విన్నవించిన, ఆర్ఎస్ఎస్ ఆమోదం లేకుండా బీసీల సమస్యలను పరిష్కరించే దమ్ము, ధైర్యం నరేంద్ర మోదీకి లేదన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం ఇండియా కూటమి, అలాగే కాంగ్రెస్ సారాధ్యంలోని రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్నారని, బీసీల డిమాండ్లు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, అందుకే ఈ లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమికి బీసీ సంక్షేమ సంఘం తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 500ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎర్రబెల్లి వనిత



పున్నం చందర్ రావు

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 09ప్రజాజ్యోతి:** భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత, ఆపదొస్తే అండగా ఉండి, ప్రజల హృదయాలను దోచుకున్న డైనమిక్ లీడర్..భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గురువారం మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ పనులను చేస్తున్న కూలీలకు 500 ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. అలాగే పంద్రాగస్టును పురస్కరించుకొని 2 లక్షల రైతు రుణమాఫీని చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని తెలిపారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, కాంగ్రెస్ నాయకులు బండారి కుమార్ యాదవ్, బండారి విజయ్ కుమార్, పడిదల ప్రకాష్ రావు, పడిదల బాపురావు, ఎలకంటి ముత్యాలింగా చారి, పొలంపల్లి శంకర్, బండారి కొమురయ్య, దేవునూరి నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10లో మెరిసిన ఆణిముత్యం

**10/10 సాధించిన విద్యా కుసుమం ఘనంగా సన్మానించిన జనగామ జిల్లా కలెక్టర్**



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 09ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మేర్గు పావని జనగామ జిల్లా కేంద్రలోని రెసిడెన్షల్ పాఠశాలలో 10వ తరగతి చదివింది. ఇటీవలే విడుదలైన 10వ తరగతి ఫలితాలలో 10/10జీపిఏ మార్కులు సాధించి.. పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు.. విద్యానికే గురువులకు.. చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో మేర్గు పావనిని గురువారం జనగామ జిల్లా కలెక్టర్ శాలువతో ఘనంగా సత్కారించి.. మెమొంటో అందజేసి అభినందించారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణతో, ఉన్నతమైన లక్ష్యంతో, కష్టపడి చదివి..సమాజంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని కోరారు. అలాగే ప్రతి విద్యార్థికి 10వ తరగతి తొలి పరీక్షని, తన ప్రతిభకు తొలి పట్టా అని, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహల్లో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి..సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలన్నారు. తల్లి దండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ దగిన గొప్ప పౌరులుగా ఎదిగి తల్లి దండ్రులకు, అలాగే మన జిల్లాకు,, రాష్ట్రానికి తద్వారా దేశానికి గొప్ప పేరుప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. 10/10 సాధించిన మేర్గు పావనిని మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు గ్రామస్థులు అభినంచారు.

## ఓబీసీ బిజెపి మోర్చా సమ్మేళనం

**ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్**






**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్ట్ మే 09(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో గురువారం ఓబిసి సామాజిక సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ అధిక మెజారిటీతో గెలిపించడానికి ఓబీసీ నాయకులు నిరంతరం కృషి చేయాలన్నారు. దేశంలో మరో సారి బిజెపి ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల నాయకులు అభివృద్ధి చెందుతారన్నారు. బీసీ వర్గాలన్నీ ఏకమై భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆత్మీయ సీతారాం నాయక్ గారిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కేంద్రంలో నరేంద్ర మోడీ గారిని మళ్లీ ప్రధాని చేయాలని కోరారు మోడీ గారు కూడా ఓబీసీ వర్గాన్ని చెందిన వాడని అన్నారు బిజెపితోనే బడుగు బలహీన వర్గాలకు రైతులకు యువతకు మహిళలకు అభివృద్ధి సాధ్యమన్నారు జనాభాలో బీసీలు 56% ఉన్నామని మనమే బలమైన వర్గాలమని పునరుద్ఘాటించారు బీసీలంతా ఏకమైతే ఏ శక్తి బీసీలను ఆపలేదని ఉన్నారు బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి 13 తారీకు జరిగే ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల నాయకులను పెద్దలను ఆయన కోరారు ఈ సామాజిక సమ్మేళనంలో వివిధ కులాల పెద్దలు నాయకులు ముఖ్యంగా ఓబీసీ మోర్చా శ్రేణులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద బిజెపిని ఓడించండి

**కేసముద్రం, మే 09(ప్రజా జ్యోతి):** దేశంలో మతోన్మాదాన్ని సృష్టిస్తున్న బిజెపిని ఓడించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు.గురువారం నాడు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ కొత్తూరు గ్రామంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాచొప్పరి శేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మతోన్మాదులకు స్థానం లేదని, ఈ దేశంలో మతం పేరుతో ఓట్లను అడిగి గెలిచి, మారణ హోమాన్ని సృష్టించే ప్రయత్నం బిజెపి చేస్తుందని, ఈ ప్రయత్నాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. దేశంలో వామపక్షాలతో సహా 14 రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడి బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన పోరిక బలరాం నాయక్ ను గెలిపించి, ఇండియా కూటమి గెలుపు సహకరించాలనిఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు..



**కేసముద్రం, మే 09( ప్రజా జ్యోతి):** మండలంలోని నారాయణపురం గ్రామ మాజీ వార్డు సభ్యులు భూక్య సోమ్లా నాయక్ గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఊకంటి సారంగరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు ప్రతాప చారి,సొంటి రెడ్డి రంగారెడ్డి, బానోత్ కీమ్యా,ధరావత్ రవీందర్ ,భూక్య రవి, గూగులోత్ వీరన్న, దరావత్ లాలు, మిర్యాల యాకుబ్ రెడ్డి, గంట నర్సింహ రెడ్డి, బొబ్బల వెంకట్ రెడ్డి, రూపిరెడ్డి అశోక్ రెడ్డి, సంది సంజీవ రెడ్డి, బగుష, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలి

**కేసముద్రం, మే 09(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఇండియా కూటమి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్ అంగడి సెంటర్ , తాళ్లపూసపెల్లి , కాట్రపల్లి, ఇనుగుర్తి గ్రామాల్లో ప్రచారం చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది . ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, జల్లె జయరాజు అల్పుగొండ సావిత్ర ఉప్పలయ్య సోమారపు ఎల్లయ్య మట్టి ఏసు , తాళ్లపూసపల్లి సిపిఎం పార్టీ నాయకులు మాద శ్రీనివాస్ గౌడ్ గుడిశాల వెంకన్న తులసి మొగ్గ వెంకన్న గుర్రాల ఎల్లయ్య మేకల బిక్షపతి ఉపేందర్ పొన్నాల మహిళా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందన్నారు.



## వీరారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం

తుర్కపల్లి మండలం, మే 09 (ప్రజా జ్యోతి )
తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్



రెడ్డి గెలుపు కొరకై ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అదేశాల మేరకు గడప గడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుర్కపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్ 54వ బూత్ అధ్యక్షులు దండ్ల శీను, గుగ్రాల కనక రాజు, మాజీ వార్డ్ మెంబర్ ప్రభాకర్,ఆకుల రాజు,ఆలకుంట రవి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ గెలుపు కై గడప గడపకు ప్రచారం

తుర్కపల్లి మండలం, మే 09(ప్రజా జ్యోతి )
తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోఎంపీటీసీ గిద్దె కరుణాకర్ ఆధ్వర్యంలో గడపగడపకు క్యామ మల్లేష్ గెలుపుకై ప్రచారం నిర్వహించడం జరిగింది, బడుగు



బలహీన వర్గాల అభ్యర్థి అయిన క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొప్ప ప్రభాకర్ రెడ్డి, కొండం బాలరాజు గౌడ్, రాసామళ్ళ హనుమంతు, వేముల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ

**జోరుగా సాగుతున్న ఇంటింటి ప్రచారం**

భువనగిరి,మే 9 (ప్రజాజ్యోతి)
భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ,అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారంనిర్వహించిన 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్ మైనారిటీ నాయకులు ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో,బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని ప్రజలు అందరు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో చీటికి మాటికీ కరెంట్ కోతలు విదిస్తున్నారని ఎద్దేవ చేశారు.అదే విధంగా బీజేపీ పార్టీ ముస్లిం మైనారిటీ లకు సంబంధించిన రిజర్వేషన్ లు తొలగిస్తామని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. బీజేపీ పార్టీ కేవలం కుల మతాల పేరు పై ఓట్లు అడుగుతుందని ఏనాడు అభివృద్ధి గురించి మాట్లా డలేదని అటువంటి బీజేపీ కాంగ్రెస్ ను,ఓడించి ముస్లిం మైనారిటీ లు ఇతర వర్గాలు క్యామ,మల్లేష్ కారు గుర్తుకు ఓట్లు వేసి,అత్యధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఎండీ ఫయాజ్, ఎండీ,ఫజల్ ఎండీ షాకేర్, ఎండీ,సాదేఖ్ ఎండీ ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

కొండ మల్లేపల్లి మే 09 ప్రజా జ్యోతి:
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని,నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న అడిసర్లపల్లి గ్రామంలో గడప గడప ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాగటి సుమలత భాస్కర్,మాజీ సర్పంచ్ శ్రీరాములు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ మూడవత్ మంగ్య నాయక్,పందుల వెంకటయ్య,ఎడ్ల శంకర్, కూర సాలయ్య,ఉమ్మడి యాదగిరి, ఏడ్పుల కిరణ్, పిల్లి శ్రీను, రావుల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చింతపల్లి, దేవరకొండ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ రోడ్డు షోలు

**రోడ్ షో లో జనం అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపు...**
**పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి...**
**కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి...**

దేవరకొండ,మే 09 (ప్రజా జ్యోతి )



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగాహొంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి రోడ్డు షో ను ఈనెల 10న చింతపల్లి, దేవరకొండ మండలాల్లో నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో చింతపల్లి, దేవరకొండ మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతు.....చింతపల్లి, దేవరకొండ మండలాల్లోహొజరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు అని ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి పిలుపునిచ్చారు.నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ సుడి గాలి పర్యటన చేస్తూ

**ఓట్లను అభ్యర్థిస్తున్న రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్**

భువనగిరి,రూరల్ మే 9 (ప్రజాజ్యోతి)
భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో గల కంఠ మహేశ్వర స్వామి దేవాల యానికి గతంలో విరాళం అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ని,దేవాలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు వారి గ్రామానికి ఆహ్వానించి, స్వామివారి దర్శనం చేయించి సన్మానించడం జరిగింది. తదనంతరం పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,గ్రామంలోని ప్రజలను,మరియు ఉపాధి హామీ,కూలీలను కలిసి రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే



అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని ఆ యొక్క పథకాలను పేద ప్రజలు వినియోగించుకుంటూ ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు.ఇక బిజెపి,టిఆర్ఎస్ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి హిందూ ముస్లిం రాజకీయాలు చేస్తున్నాయని,అట్టి మతతత్వ పార్టీలను తరిమికొట్టి,రాహుల్ గాంధీ దేశ ప్రధాని,కావాలంటే భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్,రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపితే ఇక్కడి అనేక సమస్యలు పరిష్కారం అవు తాయని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,వల్లందాస్ ఆదినారాయణ,మండల ఉపాధ్యక్షులు,సైరెడ్డి మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి సోకం రాజశేఖర్ ముదిరాజ్,గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాస్ చారి,గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం,నాయకులు మధను జార్జ్,రేగు అంజయ్య రేపాక,రామచంద్రయ్య,నవీన్ భాను గౌడ్,జగదీశ్ గౌడ్ స్వామి గౌడ్,నల్లమాస్ శేఖర్ సోమ రాజు,రవి గౌడ్,ధనంజి నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలబడే జహంగీర్ ను గెలిపించండి

నాంపల్లి, మే,09(ప్రజాజ్యోతి):
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ గెలుపుని కాంక్షిస్తూ గురువారం మండలంలోని పస్నూనూరు, నామనాయక్ తండాలో కరపత్రాలు, డోరు పోస్టర్లు పంచుతూ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పేద ప్రజలకోసం, పేద ప్రజలపక్షాన, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, కూలీల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందని, పోరాటాలలో అదరకుండా బెదరకుండా ముందు నిలిచి పోరాడి వ్యక్తి సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ జాహంగిర్ అని ఆయన అన్నారు.ఈ మండలంలో భూపోరాటాలు కూలిపోరాటాలు కార్మికుల పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం కు ఉన్నదని అన్నారు. యూపీఏ -1 ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కులచట్టం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కుచట్టం లాంటి ముఖ్యమైన చట్టాలు పోరాడి సాధించామని, కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీజేపీ ఆకలి నుండి ఆనందం వరకు ఆంక్షలు విదిస్తుందని అన్నారు. ఆవు మాంసం తింటున్నారని అక్లక్ ను చంపారని, చరిత్రను వక్రీకరిస్తున్నారనీ, ప్రశ్నించే



వాళ్ళను జైల్లో పెడుతున్నారని చివరకు ఢిల్లీ, జార□ండ్ ముఖ్యమంత్రులను సైతం జైల్లో పెట్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. రామ మందిరాన్ని చూపెట్టి ఓట్లు అడగడం ఎలా కరెక్టో ఆలోచించాలని పిలుపునిచ్చారు. మోడీ హయాంలో ఒక్క కొత్త ఆసుపత్రి ఏమైనా కట్టారా అని ప్రశ్నించారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న కేరళలో అభివృద్ధి చేశామని, విద్యా అభివృద్ధి జరిగిందని అన్నారు. ఉద్యమకారుల గుర్తు అయినా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పంబాల లక్ష్మయ్య, రెడ్డి మల్ల గోవింద్, గీత,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు...

దేవరకొండ మే 9 (ప్రజా జ్యోతి )
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పెద్ద ఎత్తున వ్యాపారస్తులు పాల్గొన్నారు. గత బిఆర్ఎస్ పార్టీలో నాయకులు చేసిన అన్యాయాల ఆక్రమల గురించి ఎమ్మెల్యే బాలు నాయక్ తో పాలుపంచుకున్నారు. జరిగిన అన్యాయాలు అక్రమాల గురించి బాలు నాయక్ మాట్లాడుతూ ఇకపై మీరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చని ఎవరికీ లొంగాల్సిన అవసరం లేదని మీకు అండగా నేనుంటానని ధైర్యం చెప్పారు.. మళ్ళీ మాయమాటలు చెపుతూ ప్రజల మధ్యలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఓటు అడగడానికి వస్తున్నారని వ్యాపారస్తులకు గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ళు పాలనలో ఇసుక,మద్యం అంత అవినీతి జరిగింది గత పాలకులు రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని చందాలు వసూలు చేయడం లాంటి దుర్మార్గమైన పనులు చేశారని గుర్తు చేశారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని దేవరకొండ నియోజకవర్గం నుండి లక్షకు పైగా మెజారిటీ వచ్చే విధంగా వ్యాపారస్తులు కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, వ్యాపారస్తులు తదితరులు, పాల్గొన్నారు..

## కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

తుంగతుర్తి మే 9 (ప్రజా జ్యోతి)
కంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ



శ్రేణులు పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పార్టీ శ్రేణులను కోరారు. మండల పరిధిలోని తూర్పుగూడెం గానుగుబండ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ...బీజేపీ పార్టీ వల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు అని, అంబానీ అదానీ కి న్యాయం చేయడానికి మోడీ పని చేస్తున్నాడు అని, విభజన చట్టంలోని ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు.2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, వారు చేసిన పనులు నిత్యావసర వస్తువుల ధరలు 3 రేట్లు పెరిగాయి అని,బీజేపీ ఈ 10 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసింది అని,బీఆర్ఎస్ పార్టీ ఈ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ, వారి అభివృద్ధికి పాటు పడే పార్టీ అని,రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెప్పిన 6 గ్యారంటీలలో మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ, రూ. 500 లకే వంట గ్యాస్, ఆరోగ్య శ్రీ రూ. 5 లక్షల పరిమితిని రూ.10 లక్షలకు పెంచారు అని,అలాగే ఆగస్టు 15 లోపు రూ. 2లక్ష రుణ మాఫీ కూడా చేస్తున్నాము అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 5 న్యాయాలతో ముందుకు వస్తుందన్నారు.13న జరిగే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అధిక మెజారిటీ తో గెలుస్తున్నారు అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు, మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి,గుడ్ల వెంకన్న,తూర్పు గూడెం గ్రామ అధ్యక్షులు గుండగాని సుధాకర్, గానుబండ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండగాని మహేందర్, తొట్ల శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, దాసరి శ్రీనివాస్, పోలపాకు అంజయ్య,లింగయ్య లక్ష్మీ నర్సు, గోపాల్, హనుమంతు, కొమురెల్లి, సతీష్ తో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**రఘువీర్ రెడ్డి గెలిచే మన లక్ష్యం... కాంగ్రెస్ పార్టీ వార్డ్ నాయకురాలు ఎస్కే నజ్మా బేగం**

దేవరకొండ,మే 9 (ప్రజా జ్యోతి )
పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణ కేంద్రం 11 వా వార్డు లో గల మిషన్ కాంపౌండ్ లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు



రఘువీరారెడ్డి గెలుపు కోసం 11వార్డు కాంగ్రెస్ నాయకురాలు నజ్మా బేగంగడప గడప ప్రచారంలో భాగంగా చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో యూవజన కాంగ్రెస్ నాయకులు డిస్టిక్ జనరల్ సెక్రటరీ ఎస్.కె జవీద్ హుసేన్ మాజీ మార్కెట్ డైరెక్టర్ సయ్యద్ దస్తగిరి సీనియర్ నాయకులు మొహమ్మద్ ఖాజా మియా, మొహమ్మద్ అబ్దుల్లాహ్,వార్డు మహిళా అధ్యక్షురాలు భార్గవి, యూవజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మొయిన్ పాషా, యూవ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ తౌఫిక్ ,కన్నా, లీట్టు,సంతోష్, చారాన్, మొహమ్మద్ అబ్దుల్ సోఫి, జావీద్ హుసేన్, కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటా ప్రచారం

దేవరకొండ మే 9 (ప్రజా జ్యోతి )
నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా దేవరకొండ పట్టణంలోని మూడో వార్డులో గురువారం రోజున ఉదయం దేవరకొండ నియోజకవర్గం



ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.... కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డి హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనుస్ ,నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఉమెర్ ఖాసిం , మరియు కొమ్మనమోని శివ, గెలమోని శ్రీను, అంకురి రాజేష్ ,మహమ్మద్ యూసుఫ్, తదితరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## చిర్రాగూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం

అడ్డగూడూరు మే 9 ప్రజా జ్యోతి న్యూస్ -:అడ్డగూడూరు మండలం చిర్ర గూడూరు గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు వారితోపాటు గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణ బూతు ఇంచార్జి శీల లింగమల్లు శీలమల్లయ్య కూటికంటి రమేష్ దర్శనాల యాదగిరి పత్రపాటి రాములు కుంభం యాదగిరి కడెం రాములు చిత్తలూరి సోమ నరసయ్య శీలఅ వులేను ఖమ్మం పాటి నాగరాజు బండి వెంకన్న బండి నరేష్ ఆవుల కృష్ణ శీల సోమయ్య మేడుదుల కృష్ణమూర్తి దర్శనాల సోమన్న తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల అంత్యక్రియ ఖర్చులకు కూడా కార్పొరేషన్ సహకరించకపోవడం సరైంది కాదు: సిఐటియు డిమాండ్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 09:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో ప్రశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికుల కు చనిపోయినప్పుడు కనీసం అంత్యక్రియల ఖర్చులు కూడా చెల్లించకుండా పాలకవర్గం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ 2014లో అప్పటి మున్సిపల్ డైరెక్టర్ నుండి కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులకోసం పదివేల రూపాయలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ వాటిని పాటించలేదు అదేవిధంగా 2016 జూలైలో మరొకసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చనిపోయిన వారికి అంత్యక్రియల ఖర్చులు 20000 చెల్లించాలని సర్కులర్ జారీ చేసి ఆదేశించినప్పటికీ జిల్లాలో వాటిని అమలు జరపటానికి మున్సిపల్ అధికారులు కానీ పాలకవర్గం కానీ చొరవ చూపకపోవడంతో అనేకమంది కార్మికులు అంత్యక్రియ ఖర్చులను కూడా నోచుకోలేకపోతున్నారు ఇది సరైనది కాదని ఆయన ఆరోపించారు. అంత్యక్రియ ఖర్చులు చెల్లించాలని గతంలో అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అమలు జరుపుతామని హామీ ఇవ్వడం తప్ప ఇవ్వటం లేదు ఇటీవల ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో మున్సిపల్ కార్మికులు వాడు అధికారులు తల జమ చేసుకొని ఇవ్వడం తప్ప కార్పొరేషన్ నుండి ఇవ్వలేదని ఇది పూర్తిగా బాధ్యతారహితమని వెంటనే చనిపోయిన కార్మికులందరికీ నిబంధనల మేరకు అంత్యక్రియలు ఖర్చులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నిజామాబాద్ కార్యదర్శి కే భూపతి పాల్గొని వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికీ సమన్యాయం చేకూరుతుంది



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలందరికీ సమన్యాయం చేకూరుతుందని రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని అక్బర్ నగర్ గ్రామంలో జహిరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గల చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగను పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగుళ్ల గంగామణి రాజా వరప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు కంచపల్లి సాయిలు, కాంతారావు, కార్తీక్, సూరి గోపీ, బురిగేడీ బుజ్జీ, పి.రాజు, మహేష్, టీవీ లక్ష్మణ్,సయ్యద్ ముల్తాని, రజాక్, మైనారిటీ సోదరులు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

– బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రూర్ మండల కేంద్రంలో జహిరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కు మద్దతుగా ఆయన మండల బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో నిర్వహించారు. గ్రామంలో గల చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. బీఆర్ ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ ఎస్ పార్టీ ఇప్పటి వరకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్ , జడ్పిటీసి నారోజి గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, తోట్ల గంగారాం, పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఊపందుకుంటున్న ప్రచారాలు



**సిరికొండ, మే 09 (ప్రజా జ్యోతి)** మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉపాధిహామీ పని ప్రదేశంలో కూలీలకు బాజిరెడ్డి గోవర్ధన్ కి ఓటు వేసి గెలిపించాలని, ఆయన మన మండల వాసి అని,గత 9 సంవత్సరాల పదవీ కాలం లో 350 కోట్ల నిధులు మన సిరికొండ మండలానికి అందజేసి అభివృద్ధి పనులు చేశారని,ఇప్పుడు ఎంపీ గా మనం గెలిపిస్తే కేంద్రం నిధులు కూడా అధిక మొత్తములో తీసుకువస్తారని,దీనితో మండలం,జిల్లా అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.అదేవిధంగా మండలంలోని పెద్ద వాల్గొట్, సిరికొండ, మైలారం, రావుట్ల తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ తోట రాజన్న,పాప గంగారెడ్డి, సురేందర్, మాలవత్ రాజేందర్, అయిత ప్రకాష్, నర్సారెడ్డి, భూషణ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రుద్రూర్, మే 9 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల బీజేపి పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ కేవీడి సాయిలు గురువారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన ఆయనకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, అడప సాయిలు, నిస్సార్, చిక్కడ్పల్లి రవి, సుదర్శన్ గౌడ్, సయ్యద్ ముల్తాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**కోటగిరి, మే 9, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలకేంద్రంలోని తోటిదుల గల్లికి చెందిన సున్నం పురుషోత్తం తల్లి బుధవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న తెల్ల రవిఅన్న యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అనంతరం ఆమె అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు.ఈ పరామర్శలో గ్రామ పెద్దలు భీమా సాయిరెడ్డి,కప్ప సంతోష్,దామరంచ హన్మండ్లు, వన్నె శివరాం, సున్నపు భరత్, యువసేన నిర్వాహకులు కప్ప సంతోష్, తెల్ల చిన్నఅరవింద్, కోయిగుర్ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.


## ఇంటింటికి జోరుగా బీజేపీ ప్రచారం



**రుద్రూర్, మే 9(ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని ఆర్ ఎస్సీ కాలనీలో బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ప్రశాంత్ గౌడ్, కుమ్మరి గణేష్, శంకర్ పటేల్, గాండ్ల సాయిలు, శంకర్, కటికే రామ్ రాజ్, పార్వతి మురళి, దీపక్, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆలయాలలో దొంగతనం





**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 09** మాక్లూర్ మండల కేంద్రంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో,రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో మరియు డీకం పల్లి గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయాల తాళాలు పగులగొట్టి దొంగిలించారు.గ్రామస్తుల కథనం మేరకు మాక్లూర్ ఆలయాలలో 4 మసాలా పుస్తెలు,1 మాసం ముక్కు పుడక,మాసం వెండి కండ్లు,హుండీలో గల నగదు,చీరలు ఎత్తుకెళ్లారు.ఎల్లమ్మ ఆలయంలో అర్థ తులం వెండి,ముక్కు పుడక దొంగిలించారు.డికం పల్లి ఆలయంలో పుస్తేల తాడు,ముక్కు పుడక,బొట్టు బిళ్ళ దొంగిలించారని ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు.ఇరు గ్రామస్తులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 09** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలంలోని చిక్లీ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డి కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు.గ్రామ శివారులోని కుంట కట్ట వద్ద ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోజన్న,అశోక్, కాశీరాం, ర్యాపని చిన్న గంగన్న, బుచ్చన్న, ప్రభాకర్, కాంగ్రెస్ యువ నాయకులు పెంద్యాల అరుణ్, కంఠం రమేష్,షేక్ షబ్బీర్, మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే సమక్షంలో పద్మశాలి సంఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



**సిరికొండ, మే 9 (ప్రజా జ్యోతి)** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు గురువారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రూరల్ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తాము ఆకర్షితులమయ్యామని తప్పకుండా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించుకుంటామని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాడాల మహిపాల్ పద్మశాలి సంఘం సభ్యులు సాంబారు హరిదాస్, బాలె దిలీప్, వడ్ల గణేష్, సాంబారు రమేష్, సాంబారు మహేష్, వడ్ల గంగామోహన్ జెల్ల భూమేష్, పాము దాసు, జెల్ల బుచ్చన్న, మామిళ్ల రాజేష్ బాబు, చిలుక ప్రవీణ్, పాము దామోదర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మతోన్మాద ఫాసిస్టు బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించండి

– ప్రజాస్వామిక, లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం



**సిరికొండ, మే 09 (ప్రజా జ్యోతి)** మతోన్మాద ఫాసిస్టు బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించాలని,ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు వి. ప్రభాకర్ అన్నారు. గురువారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నరెంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. 2014లో 65/- పెట్రోల్, 52/- డీజిల్, 410/- గా వున్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారం లోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు 110/- డీజిల్ 100/-, గ్యాస్ 1100/- చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం మాట్లాడగా, సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, జి సాయి రెడ్డి, మండల నాయకులు ఈ రమేష్, ఎం లింబాద్రి, బి కిషోర్, ఎం నారాయణ గౌడ్, ఎస్ కిషోర్, డి రాజు, ఈ మైపాల్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఏం నరేందర్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఎండి అనిస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సమావేశం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 09** మాక్లూర్ మండల కేంద్రంలో సమైక్య ఈసి సమావేశము నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి డిపిఎం సాయిలు ఏపీడి రవీందర్ రెడ్డి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశంలో సిబ్బందికి ప్రాజెక్ట్ కార్యక్రమాలపై సమీక్ష చేయడం జరిగింది.తక్కువ ప్రగతి ఉన్న వారికి పలు సూచనలు చేశారు.100 % ప్రగతి సాధించాలని పేర్కొన్నారు.ఈసీ సభ్యులకు లోకోస్ గురించి వివరించారు.అదేవిధంగా గ్రామాలలో ఎంటర్ప్రైజేస్ లలో రెగ్యులర్ ఆక్టివీటీలే కాకుండా డిమాండ్ ఉన్న ఆక్టివిటీలను చేసుకోవాలన్నారు.వ్యాపార పరంగా మహిళలు ముందడుగు వేయాలని అన్నారు.స్కూల్ యూనిఫాం స్టిచింగ్ గురించి టైలరింగ్ చేసే వారితో మాట్లాడి,అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం అనిల్ కుమార్,సీసీలు,ఎమ్మెన్ ఓబిలు మరియు వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం



**రెంజల్ ప్రజా జ్యోతి మే 09 :** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా, కల్లాపూర్ రెంజల్ గ్రామాలలో బిజెపి అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం చేపట్టారు. టిఆర్ఎస్ అధికారంలో వచ్చిన పది నెలలు ఎస్సీ వర్గీకరణకు ఎటువంటి కృషి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గాల కర్ణ వర్గీకరణకు ఎటువంటి కృషి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు మద్దతుగా నిలవకుండా ఒకే వర్గానికి మద్దతుల తెలుపుతూ ఉన్న పార్టీలను ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. భారత దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలో ఉంటే దేశ భవిష్యత్తుతో పాటు దళితుల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లసిం గారి భూమయ్య, గంగాధర్, పోశెట్టి, మోహన్, జీవన్, బాబు తదితరులు ఉన్నారు.

## దేశ ప్రజలను మోసం చేసిన బీజేపీని ఓడించండి



**రెంజల్ ప్రజా జ్యోతి మే 09 :** గత 15గా దేశ ప్రజలను మోసం చేస్తున్న నరేంద్ర మోడీని మరియు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధరంపురి అరవింద్ ను ఓడించాలంటూ సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంద జిల్లా కమిటీ నాయకులు పార్వతి రాజేశ్వర్ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని బో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తాం ప్రకటించి, సపోర్ట్ ప్రైస్ జాబితాలో చేర్చాలని అడిగిన సెట్టింగ్ కమిటీ మాజీ ఎంపీ కవిత అడిగితే పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. అలాగే ఐదు సంవత్సరాలు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన అరవింద్ బాండ్ పేపర్ రాసి ఇప్పటివరకు పసుపు బోర్డును ఏర్పాటు చేయలేదని మాయమాటలు నమ్మి బీజేపీకి ఓట్లు వేయవద్దని వారు అన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ఓడ్డెన్న, నజీర్, నాయకులు పోశక్తి గంగాధర్ లక్ష్మణ్, సాయిలు, మహబూబ్, నారాయణ, మైసయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## జల్లపల్లి ఫారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరు



**కోటగిరి, మే 9, ప్రజాజ్యోతి,** పోతంగల్ మండలంలోని జల్లపల్లి ఫారం గ్రామంలో పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బాన్స్వాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల మాజీ కో ఆప్షన్ డాక్టర్ ఎం ఏ హకీమ్ ఇంకేంటి కి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అమర గురించి తెలియజేస్తూ ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కార్ ను గ్రామస్తులకు ఆయన కోరారు కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏసు, ఆసిఫ్ పటేల్పటేల్ వహీద్, మస్తాన్ ,భాయ్, మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలు నమ్మొద్దు

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 9:** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని పేర్కొన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అన్నారు. బిజెపి ప్రభుత్వం దేవుని గుడితో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నాయకులు కులం పేరుతో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాలకు ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు చెందాయని కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు అందలేదన్నారు. మోడీ ప్రభుత్వం వస్తే వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడంతో పాటు నిత్యవసర సరుకులపై ధరలు పెంచి టాక్సీలు విధిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వ్యవసాయ పేర్లకు మీటర్లు బిగించి శాపంగా మారుస్తారని తెలిపారు. మోసపూరిత హామీలు ప్రజలు నమ్మకుండా అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలన్నారు. టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కలెక్టర్గా కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి పేద ప్రజల బాగోగులు తెలిసిన వ్యక్తి అని ప్రతి ఒక్కరూ వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే పిల్లల భవిష్యత్తు మారుతుందన్నారు. వెంకట్రాం రెడ్డి ని గెలిపిస్తే 100 కోట్ల నీతితో అనేక రకాల పనులు చేయటంతో పాటు పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు ఉచితంగానే ఫంక్షన్ హాల్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మండల అధ్యక్షుడు రామా గౌడ్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులు దుర్గారెడ్డి, మైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ గుప్తా కాంతారావు నాయి కోటి లింగం శ్యాం సుందర్రావు కిషోర్ గౌడ్ తాటి నర్సింలు సుధాకర్ ఎంపిటిసి శివయ్య రాములు రాయగిరి మనోహర్ రెడ్డి శివ సత్యనారాయణ రెడ్డి యాద గౌడ్ సంతోష్ గౌడ్ శ్రీనివాస్ వి ఎస్ ఎల్ ఆర్ యువసేన మండల అధ్యక్షుడు మైబు మల్లేష్ ముదిరాజ్ మహేష్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ రవి సాగర్ లక్ష్మణ్, మహిపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, సంతు గౌడు, ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు ఉన్నారు.



## హస్తం గూటికి భారస మాజీ సర్పంచ్



**కొల్చారం ప్రజా జ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులై బారసాను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం నాడు మండల పరిధిలోని తుక్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం మరియు మాజీ ఉప సర్పంచ్ అంజయ్య వార్డ్ సభ్యులు, మరియు మాజీ ఏడుపాయల డైరెక్టర్ పంతులు సంఘమేశ్వర్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిలుకల సుహాసిని రెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి సమక్షంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యలయంలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్,ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్. వసురాం తాండ మాజీ సర్పంచ్ పాండు నాయక్. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్ . గ్రామ శాఖ అధ్యక్షులు అ యిలి రాములు. పైతర మాజీ ఎంపీటీసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి, పిఏసిఎస్ చైర్మన్ నాగయ్య,నవీన్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బీజేపీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

- బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు పవన్ పాటిల్



**కంగ్టి, మే 9 (ప్రజాజ్యోతి):** లోక్సభ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే నైతికత రెండు జాతీయ పార్టీలకు లేదని , ఏం చేశారని మీటింగ్లు పెట్టి మరి ఓట్లు అడుగుతున్నారనీ బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు పవన్ పాటిల్ అన్నారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు. గురువారం కంగ్టి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలకాయ పెట్టి మరి రాష్ట్రాని సాధించి 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు. నారాయణఖేడ్ లో భూపాల్ రెడ్డి సారథ్యంలో బిఆర్ఎస్ బలంగా ఉందని తెలిపారు. కొంతమంది తాజా మాజీ లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో పందికొక్కులుగా మేసి ఈరోజు బిఆర్ఎస్ అధికారానికి దూరం అవ్వడంతో డబ్బులకు కక్కుర్తి పడి పార్టీ మారినంత మాత్రాన పార్టీకి ఎం నష్టం లేదు అని అన్నారు. ప్రజలు మాత్రం బిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. పార్టీలు మారే నాయకులకు ప్రజలే భవిష్యత్తులో రాజకీయ సమాధి చేస్తారని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పై బిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలు గాలి అనిల్ కుమార్ కు నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో బ్రహ్మరథం పడుతున్నారాని ఆయన తెలిపారు.

## అన్నం పెట్టినోడికి సున్నం పెట్టిన కేసీఆర్

* మదన్ రెడ్డి పై కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
* బి ఆర్ ఎస్ బీజేపీ లను నమ్మే స్థితిలో లేరు
* మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్
* రాహుల్ గాంధీ సభకు తరలి వెల్లిన కాంగ్రెస్ శ్రేణులు



**కొల్చారం ప్రజాజ్యోతి :** నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి పై కెసిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల పార్టీ అధ్యక్షులు నాగులవారి మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం నాడు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో రాహుల్ గాంధీ జన జాతర సభకు మండలం నుండి వేలాదిగా తరలి వెల్లారు. ఈ సందర్భంగాఅధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలే పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సన్నిహితుడైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. చిన్ననాటి స్నేహితుడు అని చెప్పి ఎంపీ టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్ ను బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని కోరారు. మండల పరిధి నుండి సుమారుగా 4 వేల మందితో జన జాతర సభకు తరలివెళ్తున్నట్టు తెలిపారు. మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ను మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం మండలం నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన అది కొద్ది రోజుల్లోనే 6 గ్యారంటీలో ఉచిత బస్సు ప్రయాణం గృహ జ్యోతి ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు ప్రజలచేతకు చేరాయని ఆగస్టు 15న రైతు రుణ మాఫీ ఏకకాలంలో బకాయిలు మాఫీ చేస్తారని సోనియా గాంధీ తెలంగాణ శ్రేయస్సు కోరి తెలంగాణ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ప్రాంతాన్ని మతాన్ని పేరు పేరు చెప్పుకొని పబ్బం గడుపుతున్నాయని దేశంలోనే అత్యధిక పార్లమెంట్ సీట్లను సోనియా గాంధీ రాహుల్ గాంధీ నేతృత్వంలో గెలవబోతున్నామని పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గ్రామస్థాయి నుండి వచ్చిన వ్యక్తి అని ప్రజాసేవకై నడుం బిగించి స్వచ్ఛంద సమస్త ఏర్పాటు చేసి ఎన్నో సేవ కార్యక్రమాలను చేపట్టారని మరింత సేవ చేయాలని ఉద్దేశంతోనే నేడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని గణనీయమైన మెజార్టీతో నీలమ్మదును గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్,ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్, గజినీ వెంకట్ గౌడ్, గడ్డ మీది నర్సిములు,శేఖర్ రెడ్డి , డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి . మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మురళి ధర్ పంతులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు, భాలరాజ్,బండి మల్లేశం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగోడ్ కుమార్ గౌడ్. మాందాపూర్ జనార్దన్ రెడ్డి,రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ. అక్రమ్,రాంపూర్ మాజీ సర్పంచ్ సామల వెంకటేశం, తాండ మాజీ సర్పంచ్ పాండు నాయక్. చిన్న గన్ పూర్ పి ఎస్ ఎస్ చైర్మన్ నాగయ్య, నాయకులు అక్కం గారి రవీందర్ గౌడ్,బొగ్గుల నర్సింలు,గంపల లక్ష్మయ్య, మండల బీసీ సెల్ నాయకులు వెంకటేశం గౌడ్, చిన్న ఘనపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గజబోయిన అశోక్.అల్లి చందు.రాజు. యూత్ కాంగ్రెస్ నాయకులు దేవన్నగారి ప్రశాంత్ . చౌదరి గారి నర్సింలు తోష్యా నవీన్. కృష్ణ మొన్న కిష్టయ్య రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 8.** నర్సాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే రాహుల్ గాంధీ బరి బహిరంగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు గురువారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలి వెళ్లారు మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదు తరపున రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రచారం సభకు తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిసి బి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి చిలుముల నర్సింహారెడ్డి మాజీ సర్పంచ్ శివాంజనేయులు జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బురిగారి రఘు జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి కార్యదర్శి చర్ల శ్రీనివాస్ గౌడ్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ కురుమశేకులు పద్మ కిష్టయ్య నర్సింగరావు వీరయ్య నరహరి లింగం గౌడ్ తిమ్మాపురం పోచయ్య మహమ్మద్ నగర్ ఉప సర్పంచ్ ఫరూక్ కమ్మరి నరసింహు లు. జిల్లా నాయకులు కైతా లక్ష్మణ్ తాళ్ల శ్రీకాంత్ రెడ్డి తాళ్ల శ్రీనివాస్ రెడ్డి సిద్ధప్ప కొడి పల్లి గోపాల్ యాద గౌడ్ పోచ య్యా సత్య గౌడ్ రాములు వీర గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



## మోడీని గెలిపించండి, దేశాన్ని కాపాడండి

* వీరశైవ లింగాయత్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దేశ్వర్

**అల్లాదుర్గం మే 09 (ప్రజాజ్యోతి):** భారతదేశం సస్యశ్యామలంగా, ఉండాలంటే కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి అధికారంలోకి రావాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు సిద్దేశ్వర్ అన్నారు. అల్లాదుర్గంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలు గర్వపడే విధంగా తీర్చిదిద్దిన నరేంద్ర మోడీ మహానుభావుడని కొనియాడారు. గత కాంగ్రెస్ ఇతర ప్రభుత్వాలు కుంభకోణాలే తప్ప దేశానికి చేసింది ఏమి లేదని కానీ మోడీ అధికారంలోకి వచ్చాక దేశ భద్రతకు వేల కోట్లు కేటాయిస్తూ, ప్రజల ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచ నాయకుడైన ప్రధాని మోడీని ప్రజలు జేజేలు పలుకుతున్నారని, అందరినీ మెప్పించి రామాలయం నిర్మించిన గొప్ప త్యాగశీలి అని, జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దుచేసి దేశానికి ధీరుడు అయ్యాడని అలాంటి వ్యక్తి మరోసారి అధికారంలోకి రావాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతి ఇవ్వాలని జహీరాబాద్ పార్లమెంటు ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు రాజయ్య, బ్రహ్మం, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## మెజార్టీ ప్రజల మద్దతు బిజెపికే బి బి పాటిల్ గెలుపును ఎవరు ఆపలేరు



**అల్లాదుర్గం మే 09 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం మెజార్టీ ప్రజల మద్దతు బిజెపి పార్టీకి, ఉందని జహీరాబాద్ పార్లమెంటు పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని బి బి పాటిల్ గెలుపును ఎవరు ఆపలేరని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, కాల రాములు అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతుగా గురువారం ముస్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ సారథ్యమే శ్రీరామరక్షని వారు అభిప్రాయపడ్డారు. దేశ భద్రత, సంక్షేమం, ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలంటే మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ప్రతిపక్షాలు బిజెపి పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాయని వారి అబద్ధాలు ను నమ్మరాదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జైరాబాద్ ఎంపీగా బిబి పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వరప్రసాద్, సాయిలు గౌడ్, రమేష్, రవి, తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 9** నర్సాపూర్ నియోజకవర్గ లో గురువారం రోజు న నిర్వహించిన రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల నుండి వివిధ వాహనాలలో సభకు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాలతో జనాలు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు కౌడిపల్లి మండలం నుండి అత్యధిక మెజారిటీ నీలం మదుకు ఇవ్వడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు మహమ్మద్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షుడు రఘు ప్రముఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి సయ్యద్ బాషా చంద్రం కృష్ణ గౌడ్ చార్ల శ్రీనివాస్ గౌడ్ అల్మాయిపేట మల్లేశం అమృత్ సింగ్ సింగ్ ఫారుఖల్లి బాలా గౌడ్ కృష్ణ గోపాల్ యాదగౌడ్ రమేష్ సిద్ధిరాములు ప్రవీణ్ రెడ్డి పోచయ్యా గోవింద్ పల్లి రాజు వివిధ వాహనాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు భారీగా తరలి వెళ్లారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

* నా రెడ్డి దశరథ్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే9:**జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల భాగంగా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ఎంపీపీ దశరథ రెడ్డి ఆధ్వర్యంలో భిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి కూలీలతో మాట్లాడడం జరిగింది. ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ రామిరెడ్డి, మద్దికుంట ఎంపిటిసి రాజేందర్, గ్రామ అధ్యక్షుడు గజ్జల శంకర్, తోట లింగం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మైసి సురేష్, తాండ్ర మల్లేష్, రాజ గౌడ్, క్రరెం బాలయ్యా, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ తోనే భారత దేశ అభివృద్ధి

* ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ఓబిసి మాజీ అధ్యక్షులు అలె భాస్కర్ ..

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక ఎంపి స్థానాలు గెలుపొందడం ఖాయమని రాష్ట్ర బిజెపి ఓబీసీ మాజీ అధ్యక్షులు ఆలె భాస్కర్ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ తో పాటు ఆయన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ప్రచారం నిర్వహించారు... గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు.. మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 400కు పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.. జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్.. సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. నాయకులు బండల శ్రావణ్ కుమార్ ఎర్ర శ్రీహరి సంగమేశ్వర్.. బుగుడాల కృష్ణ అనిల్ అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో మనస్థాపం చెంది వ్యక్తి మృతి



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 9.** మాచారెడ్డి మండలం చంద్రు నా యక్ తండ మృతుడు శ్రీను లావుడియా నవీన్ తండ్రి పేరు శ్రీను (21) కులం ఎస్టి లంబాడా వృత్తి ఆటో డ్రైవర గ్రామం చంద్రు నాయక్ తండ మాచారెడ్డి మండలం, తను గత రెం డున్నర నెలల క్రితం ఒక ఆటో తీసుకొని జీవనం సా గిస్తున్నాడు అట్టి ఆటో సరిగ్గా నడవకపోవడం వల్ల లాభాలు రాలేదు, అట్టి ఆటో రిపేర్ అయినది దానిని నవీన్ అమ్మి వేసినాడు దానితో నవీ న్ అప్పులు అయినాడు. తిరిగి నవీన్ ఇంకొక ఆటోను కొనుక్కొని డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగించేవారు. అదే క్రమంలో నవీన్ యొక్క ఆటో రిపేర్ అయినది దానిని బాగు చేయించడానికి తన వద్ద డబ్బులు లేక అప్పు గురించి అడగగా తనకు ఎక్కడ డబ్బు లభించలేదు ఇవన్నీ మనసులో పెట్టుకొని మనస్తాపం చెంది చనిపోవాలని ఉద్దేశంతో తేదీ 09 04 2024 మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో తన ఇంటిలో దూలానికి నీలం రంగు చున్నీతో ఉరివేసుకుని చనిపోయినాడు అని దరఖాస్తు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పోసానిపేట గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 09:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో నీ పోసానిపేట్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ముమ్మరంగా ఉపాధి హామీ కూలీలతో, అదేవిధంగా ఇంటింటా ప్రచారాన్నికొనసాగించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ప్రజలతో మమేకమై కష్టనష్టాలను తెలుసుకుంటూ వారికి కావలసిన సహాయ సహకారాలకు తెలుసుకోవాలని పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో గత వారం రోజుల నుండి గడప గడపకు ప్రతి బూత్ స్థాయి లెవెల్ ఇన్చార్జిలతో ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో చేరిన పలువురు కార్యకర్తలు

**-పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

తాండూర్ మే 9 ప్రజా జ్యోతి:
తాండూర్ మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ మరింతగా బలోపేతం అవుతుందని చెప్పారు. ఈనెల 13న జరగనున్న



పార్లమెంటు ఎన్నికలలో కోటబాస్పల్లి గ్రామం నుండి అత్యధిక మెజారిటీని అందించాలని సూచించారు. మాజీ వైస్ ఎంపిపి గుర్రంపల్లి మొగులప్ప, మాజీ సర్పంచ్ నాగర్జున వాటికోసం నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువ నాయకులు పెద్ద కుర్వ శ్రీనివాస్, మాల అంజిలప్ప, మాల లస్మప్ప, మాల దత్తు, మాల విష్ణు, కొత్తింటి సమ్మప్ప, తదితరులు ఉన్నారు.

## ఊపందుకున్న హస్తం ప్రచారం

మోమిన్ పేట్ మే 9 (ప్రజా జ్యోతి)
చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా మోమిన్ పేట్ మండలంలోమేకవనంపల్లి గ్రామంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి రామకృష్ణారెడ్డి కే కృష్ణ కాస్లాబాద్ నరసింహులు పి



బాబు రుక్మారెడ్డి పరమ రెడ్డి కుమ్మరి రాజు కోనేటి కృష్ణ తలారి కృష్ణ సోను సింగ్ బాలరాజ్ కె విజయకుమార్ సూర్యాపేట శ్రీనివాస్ కొనింటిబాలరాజు మధుకర్ మాజీ సర్పంచ్ దేవదానం బోయిన శేఖర్ మేగవంతుగణేష్ బోయిన నాగేష్ పదిరి అశోకు కుమ్మరి రమేష్ సూర్యాపేట ప్రేమ్ కుమార్ గుడిపల్లి గుంగులూరి గోవర్ధన్ రెడ్డి ఎండిరావు తలారి రమేష్ పెదాగు బాలరాజు గురువారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థిని ఏ విధంగా గెలిపించాలో దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్విఫ్ట్ చేయబోతున్నామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం కాయమన్నారు. ఆ దిశగా ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్ళడమే కాకుండా ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూ ముందుకుసాగుతున్నాకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మే09(ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కు గూడలో నిర్వహించిన రోడ్ షోలో ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు,మద్యాన్ని వెదజల్లి ఓటర్లను తన వైపు తిప్పుకోవాలని కుట్ర చేస్తున్నారన్నారు. తనపై గెలిచే సత్తా రంజిత్ రెడ్డికి లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుతో పదిమంది డమ్మీ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించబోతుదన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో 400 స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థులు లేరని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మైనార్టీల కోసం వాయనాడ్ పారిపోయారని ఆయన విమర్శించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి నాయకులు మధుసూదన్, యాదగిరి రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్న ప్రజలు

- **-గ్రామ గ్రామాలలో బి.ఆర్.ఎస్ కు స్వాగతం పలుకుతున్న ప్రజలు**
- **-బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్ గెలవాలి**
- **-బి ఆర్ ఎస్ నుండి నాయకులు వెళ్లిపోయిన ఓటర్లు మాత్రం స్థిరంగా ఉన్నారు**
- **-రంజిత్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డి బి ఆర్ ఎస్ నుంచి వచ్చినవారే**
- **-బలం బలగం చేవెళ్ల ప్రజలు.**
- **-దేవుని పేరు చెప్పి రాజకీయం కాదు అభివృద్ధిలో రాజకీయం చూపించాలి.**
- **-సీఎం రేవంత్ రెడ్డి ఆయా గ్రామాలలో సంక్షేమ పథకాలు లేనందున చీకొడుతున్నారు**
- **-బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు తెలంగాణ అభివృద్ధినే కోరుకుంటుంది**

నవాబుపేట్ మే 9 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల కేంద్రంలో గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆయా గ్రామాలలో మేము చేస్తున్న ప్రచారాన్ని బట్టి మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తే బాగుండు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఉంటే నీటి కరువు ఉన్న గ్రామాలలో ప్రతి ఇంటికి నల్లని అందించడం జరిగింది అలాగే రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతు బీమా ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రజలను దృష్టిలో పెట్టుకొని బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఏది చేస్తే ప్రజల అభివృద్ధి చెందుతారో వాటిని ప్రజల కోసం చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కెసిఆర్ పరిపాలనను బట్టి చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాలే యాదయ్యను మూడవసారిగా గెలిపించినా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను 5000 ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో రంజిత్ రెడ్డి కొండ విశ్వేశ్వర్ రెడ్డిల పరిపాలనను మనం చూసాం వారు చేసిన అభివృద్ధి ఏంటిదో మీకందరికీ తెలుసు కాబట్టి 40 సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల కోసం బీసీల ఐక్యత కోసం కాసాని జ్ఞానేశ్వర్ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆయా గ్రామాలలో చేస్తున్న ప్రచారాన్ని బట్టి గ్రామాలలోని ఓటర్లు మరలా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటుందని తెలిపారు. ఎందుకంటే బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు కూడా తెలంగాణ నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాటం చేసేదని, తెలంగాణ కొట్లాడి తెచ్చింది మన రాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని అందుకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. కాంగ్రెస్ కానీ భాజాపా కానీ వాళ్ల పైనున్న హై కమాండ్ ఏ విధంగా చెబితే వాళ్ళు రాష్ట్ర పరిపాలన ఆ విధంగా ఉంటుంది. కానీ బిఆర్ఎస్ పార్టీ మాత్రం అప్పుడైనా ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటుందని అలాగే బడుగు బలహీన వర్గాలకు పేదరికంలో ఉన్న వారికి సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. బీసీలలో ఉన్న 93 కులాలను ఒక్కతాటిపై నడిపేందుకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలంటే మన కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సొంత లాభాల కోసం పార్టీని వదిలేసి వేరే పార్టీలో విలీనం అవుతున్న వారి కోసం బెంగపడవద్దు ఎందుకంటే నాయకులు వాళ్ళ యొక్క అవసరం కోసం వెళుతున్నారు కానీ ఓటర్లు మాత్రం స్థిరంగా బిఆర్ ఎస్ పార్టీ అధికారాన్ని కోరుకుంటున్నారని వారి యొక్క అండ దండలు స్థిరంగా మాకు ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా నవాబుపేట్ బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగిరెడ్డి మాట్లాడుతూ.,.. మా బలం బలగం కాళి యాదయ్య అని మాకున్న ఓటర్లు ఎప్పుడు కూడా చెరిగిపోని ముద్ర లాగా నిలిచిపోయారని తెలిపారు. నాయకులు వారి సొంత స్వలాభం కోసం పార్టీలు మారుతున్న నిజమైన కార్యకర్తలు నిజమైన నాయకులు మాతోనే ఎల్లప్పుడూ ఉండి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ ఉత్సాహంగా చురుకుగా ఆయా గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించారు...? ఉచిత బస్సు తప్ప వారు ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలలో మిగతావి ప్రజల యొద్దకి నేటికీ చేర లేని స్థితిలో ఉన్నాయని తెలిపారు. రుణమాఫీ అన్నాడు ఏమైంది...? ఉచిత కరెంటు అన్నాడు ఎక్కడ పోయింది..? మహిళల వివాహం కోసం లక్ష రూపాయలతోపాటు తులం బంగారం అన్నాడు ఎక్కడున్నది...? ఈ విధంగా ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతవరకు



చేరాయో ప్రజలే గమనిస్తున్నారని అందుకు ప్రజలు ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలుచుకునేందుకు ఎక్కువ ముగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గెలిచిన టిఆర్ఎస్ పార్టీ గెలిచినా వాళ్ళ అధిష్టానం మేరకు మాత్రమే వారు రాష్ట్ర పరిపాలన చేయాల్సి వస్తుంది. కానీ బిఆర్ఎస్ పార్టీ కాసని జ్ఞానేశ్వర్ ని గెలిపించుకుంటే మన రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో రంజిత్ రెడ్డి చేసింది ఏమీ లేదని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉంటూ బీసీల అభివృద్ధి కోసం ఐక్యత కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వ్యక్తి అని అతనిని గెలిపించుకుంటే మన రాష్ట్రమే అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భాజాప మాత్రం దేవుని పేరు అడ్డం పెట్టుకొని ఓటు కోసం ప్రయత్నం చేస్తుంది కానీ అభివృద్ధి కోసం ప్రయత్నం చేయడం లేదని బాధను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో బిఆర్ఎస్ పార్టీ లో నుండి కొంతమంది తన సొంత స్వలాభం కోసము పార్టీలు మారడం వల్ల మొత్తం ఖాళీ అయిపోతుందని అనుకోవడం సరైనది కాదని అన్నారు. నిజమైన నాయకులు నిజమైన కార్యకర్తలు నిజమైన ఓటర్లు నికాసమైన నాయకులు మాతో ఉన్నంతవరకు ఎప్పుడు కూడా బి ఆర్ ఎస్ పార్టీ ఖాళీ కాదని తెలిపారు. 14 సంవత్సరాలు పోరాటం చేసి తెచ్చినందుకే ఈరోజు సీఎం సీట్ లో రేవంత్ రెడ్డి కూర్చోవడం జరిగింది అన్నారు. కానీ వారి చేస్తున్న పనులను బట్టి వారు చేపట్టిన సంక్షేమ పథకాలు ఇంకా ప్రజలలోకి చేరకపోవడం వల్ల ప్రతి గ్రామంలో ఓటర్లు చీకొడుతున్నారని తెలిపారు. ఒక పార్టీకి ఓటరు చీకొడితే ఇంతకన్నా అవమానం ఇంకేం ఉండదన్నారు. ఇప్పుడు పార్టీని వీడిన కొంతమంది ఎందుకు పార్టీ మారాము బాధపడుతున్నామని తెలిపారు. బి ఆర్ ఎస్ కాళీ కాదు కొత్తవారుతో ఓటర్లతో నిఖాసమైన స్థిరంగా ఉందన్నారు. అభివృద్ధి అనేది మాటలలో కాదు పరిపాలన విభాగంలో చూపించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇప్పటివరకు ఏమి చేసింది కేసీఆర్ పాలనలో నీళ్లతో కొట్లాడుతున్న ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి నీరు అందే విధంగా సంక్షేమ పథకాలు ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొని ఏర్పాటు చేసి అందరికి అదే విధంగా చేసిన ఘనత మన కేసీఆర్ దేని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో చిదిగితే మాజీసర్పంచ్ హేమలత సుధాకర్ రెడ్డి, నవాబు పేట్ మాజీ సర్పంచ్ ప్రకాష్, మీనాపల్లి మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, నవాబుపేట్ యూత్ అధ్యక్షులు శాంత్ కుమార్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పురుషోత్తం చారి, ఖదీర్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కాంగ్రెస్ -ఉత్సాహంగా ఉల్లాసంగా కార్యకర్తల ఇంటింటి ప్రచారం

-రంజిత్ రెడ్డి గెలుపు కోసం నిరంతరం ప్రజల మధ్యే

-కాంగ్రెస్ యువ నాయకుడు బంటు మల్లప్ప

తాండూర్ మే 9 ప్రజా జ్యోతి :
కాంగ్రెస్ పార్టీ చేవేళ్ళ పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు





కోసం యువ నాయకుడు బంటు మల్లప్ప నేతృతంలో సాయిపూర్ లోని 9వ వార్డులో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ యువ కార్యకర్తలతో పాటు వార్డు పెద్దలతో కలిసి సంయుక్తంగా ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా బంటు మల్లప్ప మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో చేపట్టిన కాంగ్రెస్ ప్రచారంలో రోజు రోజుకు ఉత్సాహభరితంగా కొనసాగుతుందని చెప్పారు. గతంలో ఈ వార్డుకు ప్రత్యేకత ఉండేది ఎన్ని పార్టీలు వచ్చిన ఎన్ని ఎత్తుగడలు వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసమే కాలనీవాసులు మద్దతు నిచ్చేది. ఇప్పుడు అలాగే జరుగుతుంది ఇదివరకు జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో సైతం ఈ వార్డు నుండి అధిక మెజారిటీని అందించారు కాలనీ వాసులు. ప్రస్తుతం ఈ నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికలలో కూడ అదే స్థాయిలో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి భారీ మెజారిటీని తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని యువ నాయకుడు బంటుమల్లప్ప పేర్కొన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే 9వ వార్డుకు సంబంధించిన అన్ని బాధ్యతలను యువ నాయకుడు బంటు మల్లప్పకు అప్పగించినట్లు సమాచారం. దీంతో మరింత ఉత్సాహంగా ఉత్తేజభరితంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతు నివ్వాలని ప్రజలను అభ్యర్థించారు.

ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ బాలు,బెజ్జు చెన్నయ్య, వడ్డే ఆనంద్, బంటు వెంకట్, బంటు రమేష్, వడ్డే బుగ్గప్ప, వడ్డే శేఖర్, బంటు శేఖర్, పిచ్చకుంట్ల బసప్ప,దాసరి నర్సింలు, తూర్పు అమృతప్ప,బి .గిరి, బి నరేష్, బి నర్సిములు తదితరులు ఉన్నారు.

## పాస్టర్స్ తో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మే09 (ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ప్రార్థించి, బలపర్చిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పూర్తి స్థాయి మద్దతు పలికిన పాస్టర్లు మియాపూర్ డివిజన్ పరిధిలోని కోడికూర చిట్టి గారే హెూటల్ కుంకుమ బంకేట్ హాల్ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అద్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్,హాఫీజ్పెట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ పాస్టర్ల తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పూర్తి స్థాయి మద్దతు తెలియచేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని, రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ



తెలియచేసారు. క్రైస్తవ సమాజం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారు. అని, క్రైస్తవుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడినారు అని, క్రిస్మస్ వేడుకలలో భాగంగా బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని, అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటు రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని, పేద ప్రజలకు ఒక తండ్రిగా ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచేవారు అని,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

- **- మాజీ ఎంపిటిసి గులాం సంధాని**
- **- కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గులాం అక్బర్**
- **- చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి**
- **- నల్లవెల్లిలో ప్రజలతో మమేకమవుతూనే ముమ్మర ప్రచారం**

యాచారం, మే 09 (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ మాటమీద నిలబడే పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని మాజీ ఎంపీటీసీ గులాం



సంధాని, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గులాం అక్బర్ అన్నారు. మండల పరిధిలోని నల్లవెల్లిలో గురువారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సందాని అక్బర్ ఇతర నాయకులు ప్రజలతో మమేకమవుతూనే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల వద్దకు వెళ్లి విస్తృతంగా వివరించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇస్తే మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలను మోసం చేసే పార్టీ కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ఈనెల 13న జరిగే ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల మద్దతుతో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని కైవసం చేసుకుంటాం

కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్....

కూకట్ పల్లి, మే 09 (ప్రజా జ్యోతి) :
మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరిస్తున్న కూకట్ పల్లి నియోజకవర్గ సిపిఎం, పాల్గొని సంఘీభావం తెలిపేందుకు వచ్చిన సిపిఎం, సిపిఐ, ఎంఐఎం నాయకులకు, పెన్షనర్స్ సంక్షేమ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని వర్గాల మద్దతుతో మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకుంటామని,మత తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తున్న బి జే పి పార్టీని అధఃపాతాళానికి తొక్కడానికి మాకు చేయూతనందిస్తున్న కమ్యూనిస్టు సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఇండియా కూటమే దేశంలో అధికారం చేపట్టబోతుందని, బి జే పి గ్రాఫ్ రోజురోజుకూ దిగజారుతుందని అన్నారు. ఈ నాలుగు రోజులు పకడ్బందీగా, ప్రణాళికతో ఉమ్మడిగా ప్రచారం చేసి కాంగ్రెస్



సిపిఐ, ఎంఐఎం పార్టీల నాయకులతో గురువారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో బాలనగర్ పార్టీ కార్యాలయంలో సంఘీభావ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ కో కన్వీనర్ వినోద్ రెడ్డి, కూకట్ పల్లి కో ఆర్డినేటర్ కోటిమరెడ్డి వినయ్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కనీసం 14 మంది ఎంపీలను పార్లమెంటుకు పంపించి ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రెడ్డి, ఎంఐఎం నాయకులు శంకర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ,బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, సమన్వయ కమిటీ సభ్యులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

- బిజెపి రాజ్యాంగాన్నే లేకుండా చేయాలని చూస్తుంది
- రైతు వ్యతిరేక బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధిచెప్పాలి
- కాంగ్రెస్ హస్తమే పేదల నేస్తం
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**కోనరావుపేట మే 8 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి బావుసాయిపేట వట్టిమల్ల, రెడ్డి తండా, మరిమడ్ల, అజ్మీర తండా, నిమ్మపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే పలు గ్రామాలలోని ముఖ్య నాయకులు, మరిమడ్ల గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు జింక శ్రీనివాస్, బిజెపి లో పనిచేసిన నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఎలగందుల లవన్, రాజశేఖర్,దొంతరవేని కిష్టయ్య, పల్లిమక్త గ్రామానికి చెందిన ఏనగంటి నాగేందర్, కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరికి కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని ధ్వజం ఎత్తారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు, ఇంటికో ఉద్యోగం కుటుంబానికి ఒక్క తెల్ల రేషన్ కార్డును కూడా ఇవ్వలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. కేంద్రంలో బిజెపి 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న సామాన్యునికి చేసిన వాగ్దానాలు ప్రతి వ్యక్తి ఖాతాలో వేస్తానన్న 15 లక్షలు వేయలేదని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ప్రధాని మోడీ మోసం చేశారని, బిజెపి మతతత్వ రాజకీయాలను చేస్తూ దేవుళ్లను అడ్డుపెట్టుకొని ఓట్లను అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. మరొక మారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని లేకుండా చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గడిచిన నాలుగు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్, గృహ జాతి పథకం ద్వారా ఉచిత కరెంటు, పథకాలను అమలు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లన్న, బాలరాజు, గొట్టె రుక్మిణి, అంజవ్వ, చందనగి గోపాల్,పెంతల శ్రీనివాస్,ఆజీమ్ పాషా, సదానందం, తాళ్లపల్లి ప్రభాకర్, నాయని ప్రభాకర్ రెడ్డి,బొర్ర రవీందర్,మానుక సత్యం,నాగండ్ల భూమేష్,మల్యాల మనోజ్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాజ్యోతి,చొప్పదండి:** చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కట్టలేదని, కొత్త పెన్షన్ ఒక్కటి రాలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా పాలన పేరుతో గ్రామాల్లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జూన్ మాసం నుండి గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి వారికి కొత్త ఇండ్లను కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షపాతి అని నిరూపించుకుంటామన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని, మహాలక్ష్మి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రజలు ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కులం మతాల పేరుతో ప్రజలను యువతను రెచ్చగొట్టడం తప్ప, పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. స్థానికుడు సౌమ్యుడు అయిన వెలిచాల రాజేందర్ రావును గెలిపించుకుంటే ఈ ప్రాంతాన్ని ఇద్దరం కలసి అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రజల మధ్యనే ఉంటూ, నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాట్నపల్లి, మల్లన్నపల్లె, సాంబయ్యపల్లె, కోనేరుపల్లె గ్రామాల ప్రజలతో పాటు మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారులి.

# సింగరేణి ప్రైవేటీకరణకు రాష్ట్ర సర్కార్ కుట్ర

- సంస్థ మనుగడకు పొంచి ఉన్న ప్రమాదం - అడ్డుకునేందుకు ఉద్యమిస్తాం
- అన్ని కార్మిక సంఘాలు కూడా ఐక్యంగా పోరాడాలి
- టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి




**గోదావరిఖని, మే 9 (ప్రజా జ్యోతి)** సింగరేణిని ప్రైవేట్ పరం చేసేందుకు రాష్ట్ర సర్కార్ కుట్ర చేస్తుందని టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. గురువారం గోదావరిఖని క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు పరం చేసేందుకు ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్త ఆదానితో సమావేశమయ్యారని,ఈ నేపథ్యంలో సింగరేణి ప్రైవేటు పరం చేసేందుకు పావులు కదుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల గోదావరిఖని రోడ్ షోలో సింగరేణి పై మాట్లాడిన వ్యాఖ్యలను కొన్ని కార్మిక సంఘాలు వక్రీకరించి ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. 1889లో ప్రైవేట్ వ్యక్తుల షేర్స్ ద్వారా గనులు నడిచే బొగ్గు బావులు నడిచాయని,తదనంతరం నిజాం ప్రభుత్వం ఈ గనులను కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. బొగ్గు గనులు తెలంగాణ సొత్తు అని, 1959లో సింగరేణి తో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మొదటిసారి ట్రైపార్టైడ్ సమావేశం లో ఒప్పందం జరిగినట్లు రాజిరెడ్డి తెలిపారు. 1960లో 40% ఉన్న సింగరేణి రానురాను ఆవాట 51 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా అయిందన్నారు. మాజీ ప్రధాని పివి నరసింహారావు సంస్కరణలతో నష్టాలలో ఉన్న సింగరేణిని టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లాభాల్లోకి తెచ్చిందన్నారు. ఎలాంటి లోసుగులు లేకుండా ఉన్న ఎం ఎం డి ఆర్ చట్టాన్ని తమ పార్టీ మొదట్లో మద్దతు తెలిపినప్పటికీ తర్వాత కేంద్ర ప్రభుత్వం నష్టం వాటిల్లే విధంగా నిబంధనలను మార్చడం వల్ల తాము ఈ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు రాజిరెడ్డి వెల్లడించారు. బొగ్గును బ్లాకులను వేలం వేయడం, విదేశీ బోగును కొనుగోలు చేయడం తదితర ఒప్పందాల వల్ల సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తాము వేలంపాటను తో పాటు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. సింగరేణిలోని ఇతర కార్మిక సంఘాలు కూడా ఐక్యంగా ఉద్యమించాలని, లేనిపక్షంలో సింగరేణి ప్రమాదంలో పడనుందని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నూనె కొమరయ్య, మాదాసు రామమూర్తి, పల్లె సురేందర్ ,పులిపాక శంకర్ ,రాజకుమారాచారి,సాయి శ్రీనివాస్ రెడ్డి ,మురళీకృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన 19వ వార్డు కౌన్సిలర్ రాజు సతీమణి



**హుజురాబాద్ / ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో చనిపోయిన హుజురాబాద్ మున్సిపాలిటీలోని 19వ వార్డ్ కౌన్సిలర్ గోస్కుల రాజు సతీమణి లక్ష్మి, బీఆర్ఎస్ 19వ వార్డు యూత్ అధ్యక్షుడు గోస్కుల రాజ్ కుమార్ సుమారు 50 మంది సభ్యులతో గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ.... తన భర్త మరణానంతరం బీఆర్ఎస్ పార్టీ గుర్తింపుని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే హుజురాబాద్ అభివృద్ధి సాధ్యమని భావించి పార్టీ కండువ కప్పుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో వొడితల ప్రణవ్‌కి బ్రహ్మరథం పడుతున్న మహిళలు

- బిఆర్ఎస్, బిజెపి పార్టీల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పితుకద్దు
- సంక్షేమ పథకాలు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ రావాలి
- నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట,మే9( ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలకు ప్రచారానికి వెళ్లిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు.. ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి, కోరపల్లి. విలాసాగర్, వావిలాల గ్రామాల్లో వొడితల ప్రణవ్ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారిని కోరారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో సెంటిమెంటు కి ప్రజలు ఓట్లు వేశారు.కానీ ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో మళ్లీ అలాంటి తప్పు చేయకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందాని ప్రతి ఒక్కరికి పథకాలు అందించే బాధ్యత నాపై ఉందాని అన్నారు...బిజెపి పార్టీ నాయకులు ఓట్ల కోసం దేవుళ్ళ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని, రెండు రోజుల క్రితమే రైతుబంధును అందరి ఖాతాలో వేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ కూడా చేయడం జరుగు తుందన్నారు. ఎన్నికలు పూర్తికాగానే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇచ్చేలా చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. దేవుడు ఫోటోలు పెట్టి అక్షింతలు పంపించుకుంటూ ఓట్లు అడిగే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రామరాజ్యం, ఇందిరమ్మ రాజ్య స్థాపనకై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి బాజి రెడ్డి గోవర్ధన్‌ని నిజామాబాద్ ఎంపీగా గెలిపించండి

- కౌన్సిలర్ దేవేందర్ నాయక్ - తారక రామ్ నగర్‌లో ఎన్నికల ప్రచారం



**జగిత్యాల రూరల్, మే 09 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని 48 వార్డు తారక రామ్ నగర్‌లో కౌన్సిలర్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. అభివృద్ధిలో నిజామాబాద్ వెనుకంజలో ఉందని తెలిపారు. దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, హామీలను విస్మరించిందన్నారు. మే 13 జరిగే ఎన్నికల్లో రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దాడిమల్ల, వెంకటేష్ పెండం వెంకటేష్, సుబ్రమన్యం, సత్తష్, షైక్ బాబా, షైక్ అక్కబర్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి





**రాజన్న సిరిసిల్ల, మే 9, (ప్రజాజ్యోతి):** ఈ నెల 13 వ తేదీన లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. స్వీప్ ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్ల మున్సిపల్ పరిధి అపెరల్ పార్క్ లోని గ్రీన్ నిడిల్ సంస్థ ఉద్యోగులు, సిబ్బందికి 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పై అవగాహన కల్పించారు. ఈ నెల 13 వ తేదీన లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, గ్రీన్ నిడిల్ సంస్థ జీఎం మతిన్ అహ్మద్, హెచ్ఆర్ మేనేజర్ ఫణి, డీపీఎం, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించక పోతే దేశానికి ఇవే చివరి ఎన్నికలవుతాయి

- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దతుగా విద్యార్థీ, ప్రజా సంఘాల ప్రచారం



**వేములవాడ, మే 9, (ప్రజాజ్యోతి):** ఎంపీ ఎన్నికల ప్రచారం లో భాగంగా జిల్లా లోని విద్యార్థీ , ప్రజా సంఘాల నాయకులు వేములవాడ రూరల్ లోని వివిధ గ్రామం లలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాలా రాజేందర్ రావు మద్దతు గా ప్రచారం నిర్వచించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ ,లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బాణోత్ నరేష్ నాయక్ ,బహుజన సేన జిల్లా అద్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడతూ ఈ ఎన్నికల్లో బీజేపీ ఒడించక పోతే .. ఈ దేశానికి ఇవే చివరి ఎన్నికలు అయితయాయి అని ప్రజాస్వామ్య పాలన స్వస్థి పలికి ,రాజరికా పాలనకు స్వీకారం చుడుతారు అని అన్నారు .ఎందుకంటే గత పది సంవత్సరాల ముందు అధికారం కోసం ..వేల అమిలను ప్రకటించి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల లో దేశానికి చేసింది ఏమి లేదని ఇచ్చిన ఒక్క అమీ నెరవేర్చ కుండా ఏటా 2కోట్ల ఇస్తా అని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరోధ్యగులని మోసం చేసింది అని రైతుల ఆదాయం రెట్టింపు చేస్త అని రైతు వ్యతిరేకా చట్టాలు తెచ్చి ,తిరగబడ్డ రైతులను కాల్చి చంపించింది అని, నిత్యావసర వస్తువుల ధరల తో పాటు వంట గ్యాస్ ,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సమన్యుల నడ్డి విరించింది అని ..దేశ సంపద మొత్తని అధని, అంబానీ లకు అమ్ముతూ, దేశాన్ని అధోగతి చేస్తుంది అని విమర్శించారు ...చేసిన అభివృద్ధి లేక చెప్పు కొవానటానికి ఏమి లేక .. గుళ్ళో ఉండాల్సిన దేవుళ్ళను వీధిలోకి తెచ్చి గుండెల్లో ఆన్న భక్తినీ రాజకీయాలు వాడుకుంటూ , దేవుళ్ళలు అడ్డ పొట్టుకొని బిచ్చ మొత్తుకునట్టు ,రాముని పేరూ చెప్పి ఓట్లు అడుక్కుంటున్నారాని విమర్శించారు। 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని , రిజర్వేషన్లు తీసేస్తం అని బహిరంగానే చెప్పుకుంటున్నారు అని, అల అయితే దేశంలో ప్రజాస్వామ్యం ఖుని అయ్యి, స్వేచ్ఛ సమానత్వం లేక అడుగే దిక్కు లేకుండా పోయి దేశాన్ని మొత్తం నాశనం చేసి దేశాన్ని కూడా ప్రవేట్ వ్యక్తులకు అమ్మేస్తుంది అని అన్నారు. ఇప్పటి అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు మేల్కోవాలిసిన అవసరం ఉందని, బీజేపి గద్దె దించాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా అస్థం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థీ సంఘ నాయకులు అసంపెల్లి విజయ్, అరెల్లి రాజు, ఎడపెల్లి హరీష్, కాంగ్రెస్ గ్రామశాఖల అద్యక్షులు నాగిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- అదనపు కలెక్టర్ పూజారి గౌతమి
- సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులకు శిక్షణ





**రాజన్న సిరిసిల్ల, మే 9, (ప్రజాజ్యోతి):** సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సిరిసిల్ల ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్స్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ బాధ్యులకు ఈ నెల 12 వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, ఈ నెల 13 వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద నిర్వర్తించాల్సిన బాధ్యతలపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడారు. అందరూ కలిసి టీమ్ వర్క్ చేసి ఎన్నికల విధులను విజయ వంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఏఆర్ఓలో మొత్తం 30 సెక్టార్లు ఏర్పాటు చేశామని, రిజర్వ్ సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ నెల 12 వ తేదీన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ మధ్యాహ్నంలోగా పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఆయా సిబ్బంది తమకు కేటాయించిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని స్పష్టం చేశారు. 13వ తేదీన రిసెప్షన్ సెంటర్ల వద్ద తగిన ఏర్పాట్లు చేశామని వివరించారు. సెక్టార్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పీఓలు ఇవ్వాల్సిన పత్రాలు అన్ని తీసుకొని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ బాధ్యులు అన్ని పత్రాలు జాగ్రత్తగా చూసుకొని తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాజాత బృందాల ద్వారా ఓటరు అవగాహన



**కరీంనగర్, మే 9, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఎన్నికల అధికారి, తెలంగాణ హైదరాబాదు మరియు జిల్లా ఎన్నికల అధికారి గారి ఆదేశాల ప్రకారం కళాజాత బృందం ద్వారా పోలింగ్ మే 13వ తేదీపై ఓటరు అవగాహన కార్యక్రమమును కరీంనగర్ ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రయాణ ప్రాంగణంలో ఉన్న అందరు ప్రయణిలను ఉద్దేశించి పోలింగ్ తేది గురించి పాటల ద్వారా, మాటల ద్వారా అందురు తప్పనిసరిగా పోలింగ్ రోజున తప్పకుండా ఓటువేయాలని వివరించారు. పోలింగ్ తేదిని తెలుపు స్వీప్ అవగాహన బ్యానర్లు ప్రదర్శిచారు. మునిసిపల్ కమీషనర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల రోజు సెలవు దినం కాదని, అందరు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎన్నికల తేది రోజున పండగ వాతావరణం ఉండేలా ప్రయాణికులకు అవగాన కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో అక్రమాలకు అరికట్టడానికి తమ వంతు పాత్రగా పౌరులు సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబరును ఉపయోగించాలని కోరారు. ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు విధిగా ఎన్నికల తేది రోజున ఓటు వేయాలని చూచించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎన్ రామాచారి, పీడి మెప్మా బి రవిందర్, టిఎస్ఆర్టిసి సిబ్బంది, సాంస్కృతిక సారధి కళాబృందం మురళి, మిగతా కళాకారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్పోస్టులో పనిచేసే బృందాలు పకడ్బందీగా పనిచేయాలి..

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి..
పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి..
ఎన్నికల అబ్జర్వర్ రచిత్ రాజ్..

బూర్గంపహాడ్, మే 9, ప్రజాజ్యోతి : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సరిహద్దులలో ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్పోస్టులలో పనిచేసే బృందాలు చాలా పగడ్బందీగా ఉండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన డబ్బు, మద్యం ,గంజాయి లాంటి వస్తువులు సరఫరా అయ్యే అవకాశం ఉంటుందని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ అన్నారు గురువారం మొరంపల్లి బంజర లోని అంతర్రాష్ట్ర చెక్పోస్టును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తో కలిసి ఆయన తనిఖీ చేసి



రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకౌంటింగ్ బృందాలు ,వీడియో సర్వేయింగ్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్నందున ఎంపీ బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు ,మద్యం రవాణా చేసే అవకాశం ఉన్నందున, మోటార్ సైకిల్ మొదలుకొని పెద్ద వాహనాల వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. తనికిల్లో పట్టుబడ్డ డబ్బు మరియు ఇతర వస్తువులు ప్రతిదీ రికార్డులో పొందుపరచాలని ,ప్రతిదీ వీడియో కవరేజ్ చేయాలని అన్నారు. అనంతరం సారపాక లోని బిపిఎల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆరు పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ప్రతి పోలింగ్ స్టేషన్లో తప్పనిసరిగా కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బందులు కలక్కుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, అలాగే పోలీస్ స్టేషన్లో ముందు ఓటర్లు బార్లు తీరి ఉన్నప్పుడు వారికి ఎండలు తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని ,మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని అందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్, మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

### – డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, మే 09, ప్రజాజ్యోతి : చాలీచాలని జీతభత్యాలతో జీవనం సాగిస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన హమాలీ కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం స్థానిక వర్తక సంఘం భవన్ లో హమాలీ యూనియన్ మీసా లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్వాల వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. నిత్యం కష్టించి పనిచేసే హమాలీలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ విధాలా ఆదుకుంటుందని కొత్వాల అన్నారు. వివిధ పార్టీల వారు కాంగ్రెస్ లో చేరిక హమాలీ సంఘం అధ్యక్షుడు మీసా లింగయ్య నాయకత్వంలో సుమారు 100 మంది హమాలీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరానగర్ కాలనీ కి చెందిన కుమ్మరికుంట్ల నాగా



ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ పరిధిలో 17వార్డు కారకవాగులో సూర్యదేవర పుల్లయ్య, గుమ్మల్ల నారాయణ, బలగం నాగేశ్వరరావు, బలగం వెంకటేశ్వర్లు, గుమ్మల్ల శ్రీకాంత్, గుమ్మల్ల నవీన్, కొమ్ము ప్రవీణ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు అధ్యక్షత వహించగా, పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, బద్ది కిషోర్, మహీపతి రామలింగం, పెండ్యాల కృష్ణమూర్తి, చింతా నాగరాజు, కొత్తపల్లి సోమయ్య, సందు ప్రభాకర్, పైడిపల్లి మహేష్, జయరాజ్, యర్రంశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కార్మికుల చెంతకు కాంగ్రెస్ నేతలు..

భద్రాచలం, మే 09, ప్రజా జ్యోతి. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా, బలరాం నాయక్ ని గెలిపించేందుకు ఆటో కార్మికులు, వ్యాపారస్తులు వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ న్యాయ సూత్రాల కరపత్రాలు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా తెల్లం వెంకట్రావు ,మాజీ గ్రంధాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ ఎన్నికల ప్రచారంలో.. బొలిశెట్టి రంగారావు, తాండ్ర నరసింహారావు, ఎసిసెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,అన్నెం రామిరెడ్డి, షాబీర్ భాష, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,ఇందుల రమేష్, కురిసేటి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,బొంత రమణ,తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూప దేవి, పద్మ ప్రియ,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాన్ని అగ్రస్థానంలో నిలిపింది కేసీఆర్

### తెలంగాణకు బిఆర్ఎస్ రక్షణ కవచం...
### ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ...

బూర్గంపహాడ్, మే 09, ప్రజాజ్యోతి : బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో పినపాక మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా... బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతికామిరెడ్డిశ్రీలత మాట్లాడుతూమోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేరని ఆమె అన్నారు, నాడు తెలంగాణ పల్లెలని పచ్చని పంటలతో కళలాడేవని, నేడు అవే పల్లెల్లో కరువు తాండవిస్తుందని ఎక్కడ చూసినా ఎండిన పంటలు ఎండిపోతున్న బోరుబావులు కనిపిస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, గత పాలకుల పనితీరు నేటి పాలకుల తీరును గుర్తించి ఓటు వేయాలని ప్రజలను కోరారు .బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమం లక్ష్యంగా పాలన కొనసాగితే నేటి కాంగ్రెస్ పాలనలో కెసిఆర్ ఏ లక్ష్యంగా ఆయనపై



అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజలకు ఏం చేశారో చెప్పడం లేదని వాపోయారు, ఎన్నికల ప్రచారంలో గ్రామాల ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే మాజీ సీఎం కెసిఆర్ పై ఎంతో అభిమానం ఉందో తెలుస్తుందని ఆయన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని విషయం స్పష్టమవుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు ఇవ్వకుండా నిలువున ముంచింది అని అందుకే విజ్ఞతతో ఆలోచించి కెసిఆర్ కి అండగా నిలిచి మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత ని గెలిపించాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు 24 గంటల నాణ్యమైన కరెంటును అందజేసే వారు ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో చేపట్టినాక ప్రజలకు సమయానికి కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది ఎప్పుడు కరెంటు పోతుందో వస్తుందో తెలియని పరిస్థితి నేడు రాష్ట్రంలో ఏర్పడిందని అన్నారు, గ్రామాలలో నీటి సమస్యతో ఇబ్బంది పడే వారు కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన ఘనత మాది అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వసంత,బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వలదాసు సాలయ్య, సొసైటీ డైరెక్టర్ కుందురు పెద్దిరెడ్డి, బూత్ ఇంచార్జ్ ఇమడ బత్తిన రామకృష్ణ, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు సాని కొమ్ము రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదే ప్రభాకర్ రెడ్డి, యారం వెంకట్ రెడ్డి, యాక్కంటి నరేష్ రెడ్డి, లోకి రెడ్డి సంతోష్ రెడ్డి, చెక్క నరసింహారావు, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రఘురాంరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు : ఎస్ కే సాబీర్ పాషా..

రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

పాల్వంచ, మే 09, ప్రజాజ్యోతి : సీపీఐ, సీపీఎం, టీజేఎస్ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ కు పోటీ చేస్తున్న రఘురాంరెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు దానికి పరోక్షంగా సహకరించే శక్తులు అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. రామ సహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ





గురువారం పట్టణంలోని పలు వార్డులలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వంనికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దాంగా ఉన్నారు అని, పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మతతత్వ కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోవని అన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి లేదని, 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. రఘురాంరెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, ప్రతి బూతులో ప్రతి ఓటర్లు కలిసి మోడీ నిరంకుశ పాలనపై చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఎం పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శనగారపు శ్రీనివాసరావు, మడుపు ఉపేంద్ర చారి, వై వెంకట్రామయ్య, జకరయ్య, వైయస్ గిరి, ఎస్ కే పాషా, సాయి, గాలి పద్మ లక్ష్మి, అన్నారపు అశోక్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం రామాలయం అభివృద్ధికి నివేదికలతో సిద్ధంగా ఉండండి : మంత్రి తుమ్మల

భద్రాచలం, మే 09, ప్రజా జ్యోతి. భద్రాచలం లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయన భద్రాచలం జ్ఞాన మందిరం గుట్టపై నుండి రామాలయం వ్యూ పాయింట్ తిలకించారు.

దీనిలో భాగంగా ఆయన రామాలయ అధికారులతో మాట్లాడుతూ.. రామాలయం ఆలయ అభివృద్ధికి ఎన్ని ఇల్లులు డెవలప్మెంట్ లో తొలగించవలసి వస్తుందో



వీలైనంత త్వరగా నివేదిక అందించాలని,అలాగే రాములయ్య మాడవీధులు అభివృద్ధికి కూడా నివేదికలు తయారు చేయాలని కోరారు. అలాగే సీతారాములు కళ్యాణం జరిగే ప్రాంగణమైన మిథిలా స్టేడియం వద్ద సోలార్ ఏర్పాటు చేయాలని, సోలార్ అమర్చితే సోలార్ వలన విద్యుత్ ఉత్పత్తి అయ్యి, దేవాలయమునకు ఖర్చు తగ్గుతుందని, అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు సూచించారు. భద్రాచల రామాలయ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో కచ్చితంగా జరుగుతుందని, ఆ విధంగా చేసి చూపెడతామని, దేశంలో ప్రస్తుతం అయోధ్య పేరు ఎలా వినిపిస్తుందో మరొక సంవత్సరంలో భద్రాచల రామాలయం పేరు దేశమంతా అదే విధంగా వినపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీనియర్ నాయకులు రసూల్ , యశోద రాంబాబు తోటకూరి రవిశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించండి : తుమ్మల నాగేశ్వరరావు

భద్రాచలం, మే 09, ప్రజా జ్యోతి. భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు నందుగల కేకే ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అధ్యక్షతన నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్ర ప్రాంతాలను విలీనం కావడం వలన భద్రాచలం అభివృద్ధికి నోచుకోకుండా పూర్తిగా వెనుకబాటు తనానికి గురైందని,పార్లమెంటు ఎన్నికల అనంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఏ ప్రభుత్వం వచ్చినా కూడా వారితో మాట్లాడి భద్రాచలం అభివృద్ధికి ఆటంకంగా మారిన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలం మండలంలో కలిపి తీరుతామన్నారు.గతంలో నేను మంత్రిగా పనిచేసినప్పుడు 8 సంవత్సరాల క్రితం భద్రాచలం రెండవ బ్రిడ్జికి శంకుస్థాపన చేసి, కాలం గడుస్తున్న బ్రిడ్జి మాత్రం పూర్తికాలేదు.. మరలా కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నేను గత మూడు నెలల క్రితం భద్రాచలం వచ్చి, బ్రిడ్జి పనులను పర్యవేక్షించి, అధికారులను ఆదేశించడంతో పనులు పూర్తి చేసి, శ్రీరామ నవమి కి అందుబాటులోకి అధికారులు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

ఈ ప్రాంతంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు అందరితో సన్నిహిత సంబంధాలు కలిగిన నేను, వారి అభ్యర్థన మేరకు పనిచేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. దాని ఫలితమే ఈరోజు దుమ్ముగూడెం ప్రాజెక్టు గానీ, ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గాని, తాళి పేరు బ్రిడ్జి గాని, ఏజెన్సీలో అందుబాటులోకి తెచ్చాము అన్నారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పోదెం వీరయ్య మరియు స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఇద్దరు కలిసి సమన్వయంతో పనిచేసి, ఈ ప్రాంత ప్రజల సమస్యలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నారు. వారికి జిల్లా మంత్రులుగా అనుక్షణం అందుబాటులో ఉంటూ, ప్రజలందరికీ సంక్షేమ పథకాలను దగ్గర చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈరోజు మహబూబాబాద్ పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించి, తనని పార్లమెంటుకి పంపడం ద్వారా వేలకోట్ల కేంద్ర నిధులను తీసుకొచ్చి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి చేయూత ఇవ్వాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య, మణుగూరు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్ ,రసూల్, తోటకూర రవిశంకర్ , నరేష్, తిరుపతిరావు, కొండశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చొరవతో కోట్లాదిమందికి భృతి

కారేపల్లి, మే 9, ప్రజా జ్యోతి: నిరుపేద కూలీలకు వంద రోజులు ఉపాధి కల్పించడానికి సోనియా గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తీసుకువచ్చి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని, కోట్ల మంది కూలీలు లబ్ధిపొందుతున్నారని వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ అన్నారు. గురువారం కారేపల్లి మండల పరిధిలోని పలు చెరువులలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి స్థానిక కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ,సిపిఎంపార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. కూలీల సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తుందని టిడిపి,సిపిఐ, సిపిఎం, జనసమితి బలపరుస్తున్న ఎంపీ అభ్యర్థి ఆర్ఆర్ఆర్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమములో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, సహకార సొసైటీ చైర్మన్ దగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బానోత్ దేవుల నాయక్ ,బానోత్ రామ్మూర్తి, సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు , మండల పార్టీ కార్యదర్శి కె నరేందర్, సిపిఐ పార్టీ నాయకులు రామస్వామి, టిడిపి నాయకులు చిన్ని శ్రీనివాసరావు,గంగరబో యిన శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, కొండలరావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మేదరి టోనీ, ఎస్ కే సైదులు, దమ్మలపాటి రాంబాబు, తోటకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్ర బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి జిల్లా ఉపాధికల్పన అధికారి కే శ్రీరామ్

ఖమ్మం ప్రతినిధి మే 9 ప్రజా జ్యోతి. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరిగేలా, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల బృందాలు తమ విధులను



సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ బృందాల అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మాట్లాడుతూ, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఏలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ప్రక్రియ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్ ను చెక్ లిస్ట్ తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ల సిబ్బందికి కౌంటర్లు ఏ విధంగా ఉండాలన్న దానిపై పూర్తి అవగాహన కల్పించారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్ , డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సెక్టార్ వారిగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ టీంలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, సహాయ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ కొరకు స్థల పరిశీలన

### గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ షఫీ ఉల్లా

తిరుమలాయపాలెం, మే 9, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో సేకరించిన ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేయుట కొరకు ప్లాస్టిక్ కలెక్షన్స్ సెంటర్ కు తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎస్టీ లేడీస్ హాస్టల్ ప్రక్కన ఉన్న పాత ఉపయోగం లో లేని ప్రాథమిక పాఠశాలను సందర్శించినారు ఇట్టి బిల్డింగ్ ను ప్లాస్టిక్ కలెక్షన్ సెంటర్ కు ఉపయోగ పడుతుందేమోనని పరిశీలించారు. తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం లో సేకరించిన ఉపయోగంలో లేని ప్లాస్టిక్ ను కలెక్ట్ చేసి రీ సైక్లింగ్ యూనిట్ ను నిర్మించుట కోసం పరిశీలించారు ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ శిరీష, యం. పి. డి . ఓ శేషాద్రి, యం..పి. ఓ రాజేశ్వరి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట రాజు, జిల్లా ఎస్ బి ఎం కొ ఆర్డినేటర్స్ అనూప్, జకరియా, ఏ.పి.ఓ నరసింహారావు, టి.ఏ లు శ్రీనివాస్, మనోహర్ రావు, వెంకటేశ్వర్లు, మోహన్ రావు, సురేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్పు దిశగా దేశ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి..**

స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..వికసిత్ భారత్ అంటే ప్రజల జీవనం వికసించాలన్నారు. కానీ అదానీ, అంబానీలు వికసిస్తే.. దేశం వృద్ధి చెందినట్లు కాదని సెటైర్ వేశారు. ఇండియా కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. లౌకిక శక్తులన్నీ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు కాపాడేందుకు లౌకకి ప్రభుత్వం ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. దేశంలో అనేక ప్రాంతాలు పరిశీలించాక.. ప్రజల్లో ఈ మార్పు వచ్చిందని గుర్తించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం ఉంటుందా?.. లేదా?, వచ్చే పరిణామాలు తట్టుకుంటాయా?.. లేదా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రయత్నం దేశంలో జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అనేక దారుణాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు ఇచ్చామన్నారు. వాటిపై కనీసం ఎక్నాలెజ్డ్‌మెంట్ కూడా ఇవ్వని పరిస్థితి ఇప్పుడు చూస్తున్నామన్నారు. సీబీఐ, ఈడీ నేడు కేవలం రాజకీయ కోణంలోనే పని చేస్తున్నాయని విమర్శించారు. స్వాతంత్ర్య



తరువాత ఇంత నిరుద్యోగం ఎప్పుడూ దేశంలో చూడలేదన్నారు. నేడు ప్రతి కుటుంబం అప్పులు చేసి పోషించుకోవాల్సిన దుస్థితి కల్పించార న్నారు. పేదలు మరింత పేదలుగా మారిపోతుండగా, ధనికులు మరింత ధనవంతులుగా పెరుగుతున్నారని అన్నారు. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేక బతుకు తెరువు భారం బాగా పడుతుందన్నారు. ఇదంతా మోదీ నియంతృత్వ విధానాలే కారణమని సీపీఎం అభిప్రాయ పడుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఈ అంశాలపై మోదీవైపు నుంచి స్పందనే లేదని మండిపడ్డారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన సభల్లో కూడా మోదీ ప్రస్తావించలేదన్నారు. వినాశకాలే విపరీత బుద్ధులు అనే సామెత మోదీ విషయంలో అర్థం అవుతోందన్నారు. మోదీ ప్రధాని అయ్యే వరకు అదానీ అనే వ్యక్తి ఎవరో ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, పెట్రో కెమికల్ ఇండస్ట్రీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అన్నీ అదానీ, అంబానీ పరమేనా అని నిలదీశారు. టెంపోలో క్యాష్ ఇస్తున్నారంటే బ్లాక్ మనీ ఉందనేది అర్థం అయిపోతుందన్నారు. అదానీకి, అంబానీ సంస్థలపై ఈడీ, సీబీఐ ఎందుకు దృష్టి పెట్టడం లేదని నిలదీశారు. పోలరైజేషన్‌ను మరింత విస్తృతం చేసి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని సీపీఎం నేత

ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి రెండు దఫాలు ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మోదీకి ఓటమి తప్పదని తేలిపోయిందన్నారు. అందుకే ఇప్పుడు హిందూత్వం పేరుతో రామ మందిరాన్ని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సంఘానికి ఎన్ని ఫిర్యాదులు చేసినా వారు పరిగణలోకి తీసుకోవడం లేదని అన్నారు. ఈ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో తప్పకుండా పెద్ద మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి పేరుతో పొత్తులతో మోదీ వెళుతున్నారని.. ఇండియా కూటమితో తాము వెళుతున్నామన్నారు. ఈ ఎన్నికలలో ప్రధాన అంశాలు, సమస్యలను మోదీ ప్రస్తావించడం లేదన్నారు. ప్రజల్లో ఉన్న భావాలను రాజకీయంగా మార్చుకుని మతోన్మాదం కోసం మోదీ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఏపీలో తెలుగుదేశం, రీజనల్ పార్టీలకు బీజేపీ పొత్తు వల్ల వారికే నష్టమన్నారు. ఏపీలో 10 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని.. అంటే ఏపీలో బీజేపీకి ప్రాధాన్యత లేదని అందరికీ అర్థమవుతోందన్నారు. మోదీ ఓటమి భయంతో ఇలా ప్రతి రాష్ట్రంలో తగ్గి మరీ.. రీజనల్ పార్టీలకు మద్దతు ఇస్తున్నారన్నారు. మోదీ మతోన్మాద రాజకీయాలు అర్థం కావడం వల్లే ప్రజలు వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎలక్టోరల్ బాండ్లు కూడా మోదీ అవినీతికి నిదర్శనమని వ్యాఖ్యలు చేశారు. బీజేపీ చెప్పిన సంస్థలు తమ లెక్కల్లో అప్పులు, నష్టాలు చూపించారన్నారు. మకి అటువంటి వారు బీజేపీకీ ఎలక్ట్రోరల్ బాండ్లు ఎలా ఇచ్చారో చెప్పలి కదా అని ప్రశ్నించారు. పార్టీ ఫండ్ పేరుతో మనీ లాండరింగ్‌ను మోదీనే సమర్థిస్తున్నారన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల ద్వారా కుంభకోణాలను మోదీ లీగలైజ్ చేశారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎక్కడ వచ్చిందో.. అక్కడ ప్రజలకు కష్టాలు డబుల్ అయ్యాయని వ్యాఖ్యలు చేశారు. ఆయా రాష్ట్రాల్లో అసలు ఇంజనే వద్దని మోదీని వ్యతిరేకిస్తున్నారని ఎద్దేవా చేశారు. రీజనల్ పార్టీలను విడగొడితేనే.. మోదీ గెలిచే పరిస్థితి లేదని అర్థమైపోయిందన్నారు. ఏపీలో ఉన్న రాజకీయాల్లో కుటుంబపరమైన వివాదాలు కూడా ఉన్నాన్నారు. జగన్, అతని చెల్లి వివాదంపై వారే స్పందించాలని.. తాము కేవలం అంశాల వారీగానే ప్రస్తావిస్తూ ముందుకు వెళతామని సీతారం ఏచూరి వెల్లడించారు

# బిజెపిని గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి ఖాయం

## బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

కారేపల్లి, మే 9 ప్రజా జ్యోతి: ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని, గతంలో అనేక పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని పలువురు వక్తలు కోరారు.

వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం కారేపల్లి లో భారీ రోడ్ షో నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

, ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయాలతో మహిళలు నేతలకు స్వాగతం పలికారు. ఈ రోడ్ షో లో కాకతీయ వంశ 22 వ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ మాట్లాడారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలు బాగుండాలని గట్టిగా భావించే మోడీ ఆధ్వర్యంలో సబ్ క సాత్ సబ్ కా వికాస్ జరుగుతున్నదని చెప్పారు. అందుకు పెద్ద ఉదాహరణగా కరోనా సమయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఉచితంగా కరోనా నివారణ వ్యాక్సిన్ పంపిణీని ఆయన ప్రస్తావించారు. బిజెపి ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా కట్టెల పొయ్యి మీద వంట చేయకుండా ఉజ్వల స్కీం కింద గ్యాస్ కనెక్షన్లు, రాజకీయ భాగస్వామ్యంలో భాగంగా 33 శాతం రిజర్వేషన్, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు కట్టించారని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయడం జరుగుతుందన్నారు. సురక్షిత నీరు పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటికి మంచి నీరు అందజేయడం జరుగుతుందన్నారు. రైతుల ఇబ్బందులు మోడీ గారికి తెలుసని ఒక్క బటన్ నొక్కి రైతులందరికీ రుణాలు అందజేశారని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ఇక్కడ ప్రచారంలో తిరుగుతున్న నా మిత్రుడు వినోద









రావుకు ప్రజల నుంచి లభించిన స్పందన అపూర్వమన్నారు. వినోద్ రావుకు ఓటు వేస్తే మోడీ గారికి ఓటు వేసి నట్లేనని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. లిబీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... తనకు వేసే ఓటు అభివృద్ధికి, న్యాయానికి, ధర్మానికి వేసే ఓటు, పదేళ్ల నుంచి సామాజిక సేవ చేస్తున్న తాను మోడీ స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చానని అన్నారు.

సొంత గడ్డను అభివృద్ధి చేసి ఈ గడ్డ రుణం తీసుకోవాలన్న సంకల్పంతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరం ప్రశాంతంగా ఉన్నామంటే దేశ సురక్షిత, భద్రత కోసం మోడీ తీసుకున్న కృషి వల్లేనని చెప్పారు. అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సాకారమైందన్నారు. దేశం అభివృద్ధి పథంలో వెళ్తుంటే పదేళ్లలో ఖమ్మం ఏమైనా అభివృద్ధి జరిగిందా అని అన్నారు. నేను మోడీ సైనికుడిలా పనిచేసి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దనసరి శ్రీను,మేకల మల్లేష్ ప్రధాన కార్యదర్శి,నాయకులు కృష్ణ రాథోడ్, కల్తీ రాంప్రసాద్ అధికార ప్రతినిధి,శ్యామ్ రాథోడ్, డాక్టర్ శీలం పాపరావు, దొడ్డ అరుణ రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి,కోటేశ్వరరావు, అజ్మీరా వీరన్న,బాణోత్ బాలు నాయక్, తురక తెలుగుదేశం నాయకులుపోలూరు రామారావు, కోటచారి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, టిడిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే

## నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు
## మోడేపల్లి కృష్ణమాచారి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఖమ్మం మే 9 ప్రజా జ్యోతి. స్థానిక ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో గురువారంనాడు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి



లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ...గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఈ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడానికి అహర్నిశలు కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఏదైతే ఆనాడు తెలంగాణ రాష్ట్రం వస్తే ఈ రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం వస్తుంది అని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద ,బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకి ఒక భరోసా దొరుకుతుందని ఆనాడు స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకుంటే వారి యొక్క త్యాగాల పునాదుల మీద ఈ రాష్ట్రం ఏర్పడింది అని వారు అన్నారు. కానీ గడిచిన పది సంవత్సరాలు కెసిఆర్ మాయమాటలతో దళితులను, గిరిజనులను, బీసీలను, ఉద్యోగులను,తెలంగాణ ఉద్యమకారుల్ని మోసం చేశారని కెసిఆర్ మాటలకు బంగపడ్డ తెలంగాణ సమాజం కేసిఆర్ కోటను బద్దలు కొట్టి ప్రజా సంక్షేమ పరిపాలనందించే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన తెలిపారు గతంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రాజకీయ రిజర్వేషన్లు అమలు చేస్తే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని కేవలం 18 శాతానికి తగ్గించిందని దాంట్లో భాగంగానే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లాకి కేవలం 9% మాత్రమే రిజర్వేషన్ అమలు చేశారని దాని ద్వారా అన్ని అర్హతలు ఉన్నటువంటి ఖమ్మం జిల్లా బీసీ నాయకులకు అవకాశలు రాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే జరగబోయే జనాభా లెక్కల్లో కులాలు వారిగా లెక్కలు తీస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీకి సంపూర్ణమైనటువంటి మద్దతు ప్రకటించినట్టుగా వారు తెలిపారు కాబట్టి ఖమ్మం జిల్లా బీసీ ప్రజానీకం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కోసం ఆర్ కృష్ణయ్య నాలుగు దశాబ్దాలుగా సుదీర్ఘ పోరాటాలు నిర్వహిస్తున్నారని అయినప్పటికీ భారతీయ జనతా పార్టీ ఇప్పటికీ ఆ దిశగా ఆలోచన చేయలేదని అటువంటి బీసీల వ్యతిరేక పార్టీని రానున్న రోజుల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె రామ్మోహన్ వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయి నాగేశ్వరరావు తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మ చారి,జిల్లా నాయకులు మోడేపల్లి వెంకటాచారి, పులుసు అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

# పద్మవిభూషణుడు మన చిరంజీవి

**మొదటిపేజీ తరువాయి..**

పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ..ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన విశ్వంభర మూవీతో ప్రేక్షకులను పలకరించనున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్ర దర్శకుడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తుంది. ఈషా చావ్లా, సురభి వంటి యంగ్ హీరోయిన్స్ సైతం జాయిన్ అయ్యారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. 2024 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే! వారిలో 67 మందికి ఏప్రిల్ 22వ తేదీన పద్మ అవార్డుల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయగా.. మిగిలిన 65 మందికి గురువారం సాయంత్రం ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువు కేంద్రమంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించారు. అసాధారణమైన విశిష్ట సేవకు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉండటం విశేషం. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డు అందుకోవడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కౌన్ బనేగా ఆదిలా(బాద్) షా

**మొదటిపేజీ తరువాయి..**

సమస్యల పై స్పందిస్తూ పరిష్కారం కోసం గిరిజనులతో కలిసి పోరాడారు. దీనివల్ల ఆమె ఆదివాసి గిరిజ ను లలో కొంత పరిచయం అ యి పట్టు సాధించారు. రాజ కీయాల్లోకి వచ్చి ప్రజలకు మరి న్ని సేవలు అందించాలనే పట్టు తో తన ఉపాధ్యాయ వృత్తి కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ క్షంలో చేరారు. మంత్రి సీతక్క ప్రోద్బలంతో ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ను సంపాదించారు. ఆర్థి కంగా అంతగా బలపడి లేన ప్పటికీ ధైర్యం తో ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆమె భర్త భుజంగ రావు కూడా ప్రజా సమస్యలు పట్ల ఉద్యమ కారుడు అయిన ప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో అధికారం లో ఉండడంతో అదిలాబాద్ పార్లమెంటు స్థానం ను తప్ప కుండా కైవసం చేసు కోవాలనే పట్టుదలతో ఉన్నా రు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న ఆరు గ్యారం టీ లు అమలు,తనను గెలిపిస్తా యన్న నమ్మకం, అందులో ఇంత కాలానికి ఆదిలాబాద్ చరి త్రలో మహిళలకు ఎంపీ గా పోటీ చేసే అవకాశం రావడం తో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆదరిస్తారనే విశ్వాసంతో ఎన్ని కల బరిలో దిగి ఇంచార్జి మంత్రి సీతక్క తో కలిసి, పార్టీ ఆయా అసెంబ్లీ నియోజ కవర్గాల ఇంచార్జ్ లు, ఖానాపూర్ ఎమ్మె ల్యే వేద్మబొజ్జు, ఇటీవలే ఇతర పార్టీల నుంచి వచ్చిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల సహాయంతో ప్రచారం ముమ్మ రంగా కొనసాగిస్తున్నారు. ఒక ఆదివాసి మహిళను రంగం లో కి దింపి తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి ఆదిలాబాద్ స్థానం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిం చా రు. ఇందులో భాగంగానే మూడుసార్లు ఆదిలాబాద్ పా ర్లమెం ట్ నియోజకవర్గంలో సుగుణ కు మద్దతుగా సభలు, సమావే శాలు నిర్వహించారు. మంత్రి సీతక్కను ఇన్చార్జిగా నియమిం చి ఎన్నికల ప్రచారాన్ని విస్తృత పరిచారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నే త రాహుల్ గాంధీని సైతం పార్ల మెంట్ పరిధిలోని నిర్మల్ కు ర ప్పించి భారి బహిరంగ సభ ఏ ర్పాటు చేశారు. కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరిస్తున్నా రు. గతంలో ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు కాంగ్రెస్ ప్ర భుత్వం చేపడుతున్న ఆరు గ్యా రెంటీ పథకాల అమలు తమ ను గెలిపిస్తాయనే నమ్మకంతో ఉన్నారు.

**బిజెపి అభ్యర్థి గోడం నగేష్**

బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం కు చెందిన గోడం నగేష్ రాజకీ య వారసుని కుటుంబం నుం చి వచ్చిన వారు. వ్యవసాయ కుటుంబం లో జన్మించిన నగేష్ తండ్రి గోడం రామారావు మంచి చదువులు చదివి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తరుణం లో సినీ నటుడు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ బోథ్ అసెంబ్లీ నియో జకవర్గం నుంచి ఎస్టీ అభ్యర్థి గా గోడం రామారావు ను తెలు గు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షు డు ఎన్టీఆర్ కు పరిచయం చే యించడంతో ఎన్టీరామారావు ఎస్టీ రిజర్వుడు అయిన బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గోడం రామారావు ఉపాధ్యాయ వృత్తి కి రాజీనామా చేయించి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గా టికెట్ ఇచ్చారు. దీంతో గోడం రామారావు అత్యదిక మెజారి టీ బోథ్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావ డంతో వెంటనే గోడం రామారా వు కు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా ఎన్టీఆర్ అవకాశం కల్పించారు. అనంతరం మరో సారి జరిగిన ఎన్నికల్లో సై తం తెలుగుదేశం పార్టీ నుండి గోడెం రామారావు బోథ్ ఎమ్మె ల్యేగా గెలుపొందారు. మధ్యంతర ఎన్నికల్లో గోడం నగేష్ తెలుగు దేశం పార్టీ టికెట్టును సాధించి ఉపాధ్యాయ వృత్తికి రాజీనా మా చేసి రాజకీయంలో కి అడు గుపెట్టాడు. తన తండ్రికి వచ్చే పార్టీ టికెట్టును నగేష్ సాధించు కొని ఎన్నికల బరిలో నిలిచారు. నగేష్ కు సైతం గెలిచిన వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను అప్పగించారు. చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో ఉన్న తెలుగు దేశం పార్టీ హ యంలో టికెట్టు ను సాధించి బోథ్ ఎమ్మెల్యేగా నగేష్ మరోసారి గెలుపొందారు. గోడం నగేష్ కు మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఓమారు మంత్రిగా ఓమారు ఎంపిగా చేసిన అను భవం కూడా ఉంది. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో రా ష్ట్రం లో తెలుగుదేశం పార్టీ క్లిష్ట పరి స్థితుల్లో ఉండడంతో ఆయన ఆ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో నాగేష్ కు పలుమార్లు పదవు లు, టికెట్ లు ఊరించి ఇవ్వ లే కపోయారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా ఆయన ఓ మా రు అఖండ విజయం సాధించా రు. ఇటీవలే నాగేష్ భారతీయ జనతా పార్టీలో చేరారు. చేరిన కొన్ని రోజులకే ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు ను కాదని నాగేష్ కు ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ను ఇచ్చారు. దీం తో నగేష్ భారతీయ జనతా పా ర్టీ అభ్యర్థిగా పెద్ద ఎత్తున ప్రచా రంలో దూకుడు పెంచారు. ఇది వరకే అగ్రనేతలు అమిత్ షా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధి లో ప్రచార సభలు నిర్వ హించా రు. వారు సభలు సైతం నిర్వ హించి ప్రజలను ఉత్తేజ పరిచా రు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, నరేంద్ర మోడీ ప్ర ధాని కరిష్మాను ఆ సరాగాచేసు కొని, గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నా రు.




ఆదిలాబాద్ పార్లమెంట్ ప రిధిలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు, పలువురు సీనియర్ నాయకులు పార్టీ అభ్యర్థి గోడం నగేష్ గెలుపును తమ భుజ స్కందాలపై వేసుకొని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రా మాల్లోకి సొచ్చుకుపోయి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తు న్నా రు. కేంద్రంలో అధికారంలో ఉం డడం, పార్టీ మరోసారి పార్ల మెంట్ స్థానాలను అధికంగా కై వసం చేసుకున్నట్లయితే తెలం గాణ రాష్ట్రాన్ని, ఆదిలాబాద్ జిల్లాను మరింత అభివృద్ధి పర చుకోవచ్చన్న పట్టుదలతో దూసుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈసారి అత్యధిక స్థానాలు గెలిచి నట్లయితే మంత్రి పదవులు కూడా అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని భావించి గెలుపే లక్ష్యంగా ఆ నేతలు ప్రచారంలో దూసుకు పో తున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, సిర్పూర్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాల్వా యి హరీష్ బాబు లు అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు. గెలుపు తమ భుజస్కందాలపై వేసుకొని బిజె పి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో తప్పకుండా గెలిపిస్తామన్న పట్టులో వారు ఉన్నారు. సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ తాము చేజార విడుచుకోమని, ప్రత్యర్థుల ఎత్తుగడల ను గమనిస్తూ ఎప్పటికప్పుడు ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. నాగేష్ తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీలలో ఉన్న ప్పుడు ఆయనకు జిల్లాలో ఓ కేడర్ ఉంది. గతంలో అనేక అ భివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఎలాంటి మచ్చలేని నాయకుడి గా ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల కు వెళ్లి ఓటర్లను దర్శనం చేసు కుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షే మ ఫథకాలను వివరిస్తూ ప్రజ లను చైతన్య పరుస్తున్నారు. నరేంద్ర మోడీ ప్రపంచంలో ఒక మంచి నేతగా ఎదిగిన విషయా న్ని ప్రస్తావిస్తున్నారు. ప్రపంచం లో భారత దేశ పటాన్ని ముం దువరుసలో నిలిపిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి ప్ర ధాని కావాలన్నా పట్టుదలతో బిజెపి నాయకులు విస్తృత ప్ర చారం నిర్వహిస్తున్నారు. మరో సారి అదిలాబాద్ స్థానాన్ని కైవ సం చేసుకుని మోడీకి బహు మతిగా ఇవ్వాలన్న పట్టుదల తో ఆ పార్టీ నేతలు ఉన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) ప్రచారంలో వెనుకబడే ఉంది. ఆసిఫాబాద్ ప్రాంతానికి చెందిన ఆత్రం సక్కు తన ఉపా ధ్యాయ వృత్తికి రాజీనామా చేసి రాజకీయంలో దిగారు గతంలో ఆయన ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సైతం పోరాటం చేశారు. ఈ పోరాట నేపథ్యంలోనే ఆయన రాజకీయం లోకి దిగారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి ఆయన మొదట కాంగ్రెస్ పార్టీలో చేరి ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన ఎమ్మెల్యేగా కొనసాగు తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు ఆసిఫాబాద్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్నప్పటికీ టికెట్టు నిరాకరించి మహిళకు ఇచ్చారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రం నిరాశ చెంద కుండా పార్టీ పెద్ద లు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్ ఎన్ని కల సందర్భంగా టికెట్టు ఇచ్చి భరిలో దింపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండడం వల్ల ఆయన అయోమయంలో పడిపోయారు. అయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ తరపున ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా రంగం లోకి దిగి తలపడుతున్నారు. కాంగ్రెస్, బిజెపి లను డీ కోంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఆయనకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న,ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్, ఆదిలాబాద్ జెడ్పీ చైర్మ న్ రాథోడ్ జనార్ధన్, బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ లు అండగా ఉండి ప్రచారాన్ని కొనసాగిస్తు న్నారు. అగ్రనేతలు ఎవరు కూ డా ఆ అభ్యర్థి తరపున ఏమాత్రం ప్రచారం చేపట్ట లేకపోతు న్నారు. మొదట ఓసారి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరా మారావు (కేటీఆర్) ఆదిలాబా ద్ కు వచ్చి నామమాత్రంగా ప్ర చారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు ని గెలిపించాలని కోరి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఏ ఒక్క నాయ కుడు కూడా ఓటర్లను దర్శనం చేసుకోలేకపోయారు. బిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బ స్సు యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్నప్పటికీ అదిలాబాద్ పార్లమెంట్ పరిధికి లేక పోవడంతో కార్యకర్తలు, నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న అనే కమం ది సీనియర్ నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్, బిజెపి లో చేరిపోయారు. కెసిఆర్ పర్యటన ఆదిలాబాద్ కు లేక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. బిఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలు ఏదో ఒక పార్టీతో కుమ్మక్కై ఆదిలాబాద్ లో అంత గా ప్రచారం చేపట్టలేకపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు గతంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు చూపుతూ కేసీఆర్ పట్ల ఉన్న అభిమానాన్ని సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక నే తలను కూడగట్టుకొని ఒంటరి ప్రచారం నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు దీటుగా ప్రచారం నిర్వ హిస్తున్నారు. ఆదివాసి గిరిజను ల మద్దతును కూడ గట్టు కుం టు న్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈసారి తనను గెలిపించాలని వేడు కుంటున్నారు. ఆదిలాబాద్ నుంచి తాను గెలిచి నట్లయితే పార్లమెంటులో ప్రశ్నించే గొంతు కనై ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి రావలసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకు వస్తానని, ప్రజలకు వివరిస్తు న్నారు. అయినప్పటికీ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొంత మేర ప్రచారంలో వెనుకబడి పోయా రు. ముగ్గురు అభ్యర్థులు కూడా హోరాహోరీగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఈసారి ఆదిలాబాద్ బాదుషా ఎవరు అనేది ప్రశ్నార్థ కంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య తగ్గఫ్ వార్ కొనసాగుతోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967